Reg No M 757.

శ్రీ

# అభినవ సరస్వతి.

యనునొక మాసపత్రిక.

అష్టావధాని, జానపాటి పట్టాభిరామశాస్త్రిచేఁ

బ్రచురింపఁబడుచున్నది.

గుంటూరుజిల్లా, పల్నాఁడుతాలూకా, జానపాడు.

సంపు 3.] 1911సం॥ ఆగస్టు నెల. [సంచిక 8.

విషయములు.



చందానిర్ణయము సంవత్సరమునకు.

| | | | |
|---|---|---|---|
| ప్రధానపోషకులకు | రు 25-0-0 | సహాయులకు | రు 5-0-0 |
| పోషకులకు | రు 10-0-0 | చందాదారులకు | రు 2-0-0 |

భారతీవిలాస ముద్రాక్షరశాల, నర్సారావుపేట.

Printed at the Bharathi Vilasa Press,
Narasarowpet And published at Janapadu,
by the Editor Astavadhani
Janapati Pattabhirama Sastry.
1911

## ఈ నెలసొమ్ము చెల్లించిన చందాదార్లు

1 కొండుభొట్లగోపాలకృష్ణయ్యగారు వకీలు నర్సారావుపేట.
2 నడింపల్లి జగన్నాధరావుగారు వకీలు నర్సారావుపేట.
3 దివాకరుని హనుమంతరావుగారు కరణము పొందుగుల
4 ఘంటసాల పార్థసారథిగారు ఫారెస్టుగార్డు వేమవరం
5 కొండపల్లి సుందరరామయ్యగారు కరణం వేమవరం
6 తంగెడ సదాశివయ్యగారు కరణంముత్యాలంపాడు
7 సోమయాజుల వెంకటనరసింహ్వాం బెజవాడ
8 జడుగు కోదండరామయ్య కరణం పిడుగురాళ్ళ
9 శాతంరాజు కృష్ణారావుగారు కరణం తుమురుగోడు
10 గుంటుపల్లి వీరయ్యగారు కరణం చెన్నుపల్లె

ఇదియభినవనన్నయభట్టనుబిరుదందిన యహోబలపండితుఁడు రచించిన యాంధ్రశబ్దచింతామణి సంస్కృతవ్యాఖ్యానము-దీనికిఁ గవిశిరోభూషణమనునామాంతరముగలదు-ఈవ్యాఖ్యానమునకు శొంఠిభద్రాద్రిరామశాస్త్రిగారొక యాంధ్రతాత్పర్యము వ్రాసిరి- ఈగ్రంథము సాంగముగాఁ బఠించి తాత్పర్యముగ్రహించినభాషాభిమానులకు మఱియొకలక్షణగ్రంథముఁ జూడ నవసరములేక సకలసంశయవిచ్ఛేదమై యాంధ్రకావ్యరచనకనుపమానమైన యాధారమైయుండును ఇందుఁదఱచు భారతప్రయోగములేకనబఱచఁబడియున్నవి ఏతన్ముద్రణమూలముననాంధ్రభాషాయోషామణియశములనంజనముందీర్చి విఖ్యాతివడసినమహోపకారులు రాజామంత్రిప్రగడభుజంగరావుబహద్దరు జమీందారుగారు ఈగ్రంథమును, వేశ్యాసంగమువలనయనర్థములఁదేటతెల్లముచేయు వారకాంతయును వీరే దయచేసి మాకార్యస్థానమలంకరించిరి అహోబలపండితీయము 2 భాగములుగానున్నది. ఒక్కొక్కభాగము వెలరు1-4-0 వారకాంతరు1-0-0 ఈగ్రంథములు యేలూరు మంజువాణీప్రస్సుమానేజరుగారికి వ్రాసిపడయవచ్చును.

శ్రీమత్

# అభినవ సరస్వతి.

సంపు 3 ] విరోధికృన్నామ సం॥ శ్రావణము. [ సంచిక. 8

ఇది మాసమునకొకసారి ప్రచురింపఁబడును.

—:o:—

## వింతవార్త

చం॥ తిరుపతి వెంకటేశులను దిట్టకవుల్ గల రిద్వరంచు వా
రిరువురు దేహమాత్రభిదులే కననంచు శతావధానముల్
జరుపుటలోన వీరలకు సామ్యము సున్నయటంచు బాగుగా
నెఱుఁగని వారులేరుకద? యెచ్చటఁజూచిన నాంధ్రమండలిన్

చం॥ శ్రవణసుఖప్రదంబులగు చక్కనిగ్రంథము లెన్నొచేసి యీ
భువి వెదచల్లినట్టికవిపుంగవయుగ్మము నొక్కవేళఁదా
నెవఁడొకలావిహీనుఁడకుహీనుఁ డెఱుంగక యున్న నుండుతన్
జివరకు నక్షరజ్ఞులగు స్త్రీశిశులైన నెఱుంగకుండిరే

ఉ॥ చక్కెరబొక్కినట్టులును స్వాదురసాలఫలంబు మెక్కిన
ట్లెక్కువప్రీతిఁగొల్చుచును నెన్నికఁగాంచిన వీరిగ్రంథముల్
బొక్కసమందునింపి తగుపూజలుసేసిపఠింప నెందఱో
మిక్కిలికీర్తింబడసి మించిరి తిర్పతివెంకటేశ్వరుల్

ప్రకృతము వెంకటరామకృష్ణులను విద్వత్కవు లిరువురు పిఠాపురరాజసంస్థానం బలంకరించుచున్నవారు-వారును శతావధానులుశాస్త్రజ్ఞులుఅందొకరు వెంకటశాస్త్రిగారికిశిష్యులు20-25వత్సరములనుండి నిజకీర్తివిశదీకృతదిగంతరాళులగు తిరుపతివెంకటకవులకు రామకృష్ణకవులు శిష్యులన్న నుభయులకును యశస్కరమే కాని కొన్నియద్భుతములునేర్చివారికన్నమిన్నలనిపించికొనవీరు వారిశిష్యులమనుట కంగీకరింపరైరి-ఇంతలో నెల్లోయీశ్వరవేర్లప్రసంగమొకటిసిద్ధమగుడుగక్రమముగా వివాదమధికమై యొకరిపైనొకరువ్యాసములును విమర్శములును గుప్పించుకొనమొదలిడిరి-అందుప్రథములపక్షమునవ్రాయువారు శిష్యులు.ద్వితీయులు తామే ప్రథములపైకి శస్త్రాస్త్రములప్రయోగింపజొచ్చిరి-వెంకటశాస్త్రిగారిప్పటికిపాశుపత మనుసంధించిరి-ద్వితీయులలోని ద్వితీయకవిది కృష్ణాజిల్లా తణుకుతాలూకా కాకరపర్తి అది విద్వద్ధూయిష్టము-ఆయనగురువులును బంధువులును దత్రత్యులే-వీరందఱితోను గొంచెమో గొప్పొ వెంకటశాస్త్రిగారికిని బాంధవ్యముకలదు-ఐనను రామకృష్ణకవు లాయూరఁ గొంతకాలముచదివియుండుటంబట్టియాయూరి వారిలోఁగొందఱికి వారిపైనే యభిమాన మెక్కువయున్నట్లుతోఁచెడిని. వెంకటశాస్త్రిగా రీబంధుత్వసంబంధమునుబట్టియే తమవివాదలోఁగాఁకరపర్తిపండితుల యభిప్రాయమభిలషించుచుండిరి-ఇట్లుండ నాయూరిబుద్ధిమంతులుకొందఱటీవల రామకృష్ణకవులువచ్చిరనుమిషతో వెంకటశాస్త్రిగారినటకురప్పించి తద్గీరతశ్రవణసంతృప్తులయ్యు నసూయయాపుకొనలేక యేకాంగిగానున్నపుడు వెంకటశాస్త్రిగారితో వేళాకోళములుసాఁగించిచప్పట్లు వేయుటయే కాక ప్రహారములు వేయుటకును ప్రయత్నపడిరఁట-అపుడుశ్రీశాస్త్రిగారు నాకేమియుఁ దెలియదని

మేయనుకొనుచు పొందని ధిక్కరించి వెడలివచ్చిరఁట-ఆసమయము నకది యేయుక్తము-దుర్యోధనాదులు దుర్నయము నొనరించుతఱిఁ కృష్ణభగవానులు "ఉ॥ఒక్కనిఁ జేసినన్నిచట-నుక్కడగింపఁదలంచినా వె? నే నెక్కడఁబోఁగలాఁడ నిఁక నెక్కడఁ జిక్కితి బక్కనైవడిన్,, అనిపలికియుండరో? ఇంతలోఁ కృష్ణకవిగారి బావమఱఁది కాకరపర్తిలో వెంకటశాస్త్రిగారు విద్వత్సభాముఖమున మాట్లాడలేక పెప్పెపెయ నిరసి "శృంగభంగ,, మనుపేరఁ గొన్ని పద్యములు ప్రకటించె -అట్టుపై వారి పేరఁ దిరుపతిశాస్త్రిగారు పంపినయుత్తరమును దానికి మరల వారు పంపినక్షమాపణయుత్తరమును నిక్రిందఁ బొందుపఱచఁబడుచున్న వి-ఈపై సంగతుల సత్యాసత్యములును వైదుష్యతారతమ్యములును గను గొనుభారము చదువరుల కే వదలినవాఁడ

ఇట్లు యథార్థవాది.

శ్రీ వేదమూర్తులయిన చర్ల వెంకటచలపతి శాస్త్రిగారికి.

అయ్యా!

ఉ. చూచితి శృంగభంగమునఁ జూపఱునవ్వఁగఁ జిత్తమందు సం
కోచ మొకింతయుం గనక కొంకు నహింపక జంకులేక మీ
కీఁచురవంబు గన్పడ లిఖించిన యా యనృతంపు వ్రాఁత; దో
బూచులకున్ భయంపడునె భూతములక్కటభూతలమ్మునన్.

ఉ. కాఁకరపర్తిలో నఁట జగంబులు మెచ్చ శతావధాన సు
శ్రీకతనన్ బ్రతిష్ఠ ప్రచురించిన వెంకటశాస్త్రి కెవ్వరో!
యాకవిరాజ శిష్యపరమాణువు డీకొన మూలమూలలం
దేఁకిన పాటుఁబోతఁట! యొకేనొనరించె నబెంతవింతయో

ఉ. చుక్కలు రాలలేదు రవిసోముల పోకడమాఱలేదు న
ల్దిక్కులు కూలలేదు జలధి జ్వలనం బుబుకంగలేదు నేఁ
డక్కట రామకృష్ణకవు లర్భకు లేగతి సేయ నేర్తు రా
ధిక్కృతవైరి వేంకటసుధీ కవిమౌళికి శృంగభంగముల్.

ఉ. వ్రేలినఁ గీర్తిరా దనృతపిష్టము నూఱినఁ బూర్తికాదు, రా
జాలిన రమ్ము మీకవుల సంబరముం గలిపించుకొమ్ము, బిం
కాలకు జంకువార మొకొ కాఁకరపర్తికిఁ గీర్తితెమ్ము, సీ!
జాలమికేల వేగ మొక జాబు లిఖింపుము వచ్చివ్రాలెదన్.

శా. మున్నే కోరితి రామకృష్ణులను "మమ్ముం గెల్వరండం"చు వా
రెన్నెన్నో లిఖియించి "యేసభకు మే మేతేరలే" మంచు మే
ల్కొన్నా రేటికి నీకు నీదురగ;వీలుంజాలు లేకుండ న
ట్లున్నన్, వారలఁ గూడి నేడయిన నాయుత్సాహముల్ ముల్ దీర్పుమా.

ఉ. కాఁకరపర్తి యొక్కటియె కాదు, జగమ్మఖిలంబు నేకమౌఁ
గా లకరామకృష్ణులకుఁ గల్గునె శ్రీపతి వేంకటేశ్వరా
స్తోక శతావధాన కవి ధూర్వహ దివ్యతర ప్రతిష్ఠతో
డీకొను శక్తి; యయ్యది ఘటించిన మాకును మోదమే కదా!

సీ. రామకృష్ణులు సభార్థముపిల్వలేదందు కొఱకు వేంకటశాస్త్రి యరుగలేదు
చుట్టాలతోఁ జెప్పిచూడ నేతేర మీగ్రామమందున్న శ్రీరామసేన
యూరి గౌరవమును నూరిలోనున్న పెద్దల గౌరవంబును దలఁపకుండఁ
జప్పట్లు పర్వంబు జరిగించి యెక్కసక్కెములాడుకొనుచుఁ బ్రశ్నములు వేయ
గీ. తగినటుల చెప్పుటయె కాక తగునె యచట, యోగ్య తములకుబుజారీతినుత్తరంబు
పొంగుచును నంతలో శృంగభంగమనుచు, గోలఁ గావింప మీకుసిగ్గేలలేదు.

ఉ. గోణము కట్టుటాది బుధకోటి నుతింపఁ గవిత్వవైదుషీ
వేణిక యౌచుఁ జేర్పడిన వేంకటశాస్త్రికి శృంగభంగమన్
వాణి వినం బడం బ్రజలు నమ్మరు చింత వ ంప రింతకుం
బ్రాణము తోడఁ బంపిరని మాత్రముమిమ్ము నుతింతునిచ్చలున్.

ఉ. ఆతఁడొకండెపో సభను నాయితమై గెలుపొందుఁగాక మీ
చేతులలోనిదే కలము చెప్పినటుల్ వినువారు సభ్యులే
సేఁతలు సేయలేరతఁడు చేసిన దంతయుఁ గప్పిపుచ్చి యే
వ్రాఁతలు వ్రాయలేరు గుణవంతులు కాఁకరపర్తి పండితుల్.

సీ. ఎందేని సభసేయ నేర్పాటుఁ గావించి సభకొక్క యోగ్యు నీశ్వరునిఁ జేసి
రామకృష్ణులచేత "రం" డంచు వ్రాయించి మీరేగుదెండారుబూరు మనుచు
శృంగభంగము శిరచ్ఛేదంబొ కావించి తిరుపతి వెంకటేశ్వరుల రామ
కృష్ణ కవులచేతఁ గెలిపించి తెందు కాఁకరపర్తికి పెద్దగౌరవంబు.

గీ. ప్రాజ్ఞులున్నారు కవులు విద్వాంసులున్న
వారు భూపతులున్నారు వారువారు
సంతసింపఁగఁ జేయుఁడీ సాహసంబు
నందుకొనుఁడయ్య యివియె నావందనములు.

కాకినాడ
26—7—11

దివాకర్ల తిరుపతిశాస్త్రి
శతావధాని.

---

29—7—11 ఇది పోస్టుముద్ర.

దివాకర్ల తిరుపతిశాస్త్రి గారికి, కాకినాడ.

(1) నిత్యంభజామి శరణం చరణం తవ కామదం। శిష్యానుగ్రహసం
సక్తం స్పృష్టె స్సేవితవిగ్రహం॥ కథయామి తవేదం తు హ్యా
ద్య మేతద్వచశ్శృణు। నమాం మన్యస్వ సతతం శృంగభంగ
స్యకారిణం॥ త్వయాచ ప్రేషితాం దృష్ట్వా పత్రికాం జనకోప
మ। జ్ఞాత్వారిజ ప్రష్టురూపేణ ఆగ్రహం కురుతే మయి॥ ఏతదాభా
షణం శ్రుత్వా అనుగృహ్ణాంత్విమం జనా। భవతాం సర్వకార్యేషు
మంగళం ప్రార్థయామ్యహం॥
తస్మాద్భూయం మ ఉదయాం కుర్వంతు - త్వచ్ఛాత్రసమూహే
మామప్యేక ఇవ మన్యస్వ - మయి ఆగ్రహం నాస్తీతి ప్రత్యు
త్తరం రహసి లిఖంతు -

తప్పుల ననుగ్రహింపవలయు

చర్ల వెంకటాచలపతి

ఈచర్ల వెంకటాచలపతిగారిశ్లోకములలో సర్వత్ర తప్పులుక లవు-లింగములుఁబురుషములు అన్వయములుఁ హెచ్చుతగ్గుగాను న్నవి-ఆవైఖరియంతయువిమర్శించుట కీయన "శృంగభంగమును ప్రకటించినది నేనుకామకావున క్షమింపవలయు,, నని ప్రార్థించి తిరుపతిశాస్త్రిగారికి లేఖఁబంపియుండుటవలన ననావశ్యకము-మొత్తము న కీయన యసమర్థుఁడు-శృంగభంగకవిత్వ మేతదీయమని మొట్టిమూర్ఖుఁడునునమ్మఁడు-అదియేవలో మహానుభావులు తమకుఁగీర్తికరమగునని దూరాలోచనములేక పురఘుర ప్రకటించినదని నిశ్చయించుటకెంతమాత్రమును సందేహములేదు-ఈమాత్రము దూరాలోచనలేనివారు కవిత్వముచెప్పుటయందేమి యవధానరచనయందేమి తామే యగ్రేసరు లెట్లగుదురో మే మరయఁజాలకున్నారము.

---

## కృతివిమర్శనము.

భౌతికశాస్త్రము—ఇది కేవలమాంధ్రభాషావ్యాపనమే ముఖ్యముగాఁగైకొని దేశచారిత్రలునవలలు మున్నగునవి ప్రకటించిదేశమునకుమహోపకారము చేయుచున్న విజ్ఞానచంద్రికాగ్రంథమండలి వారి చేనిందలిముఖ్యాంశములపునర్ముద్రణార్థమైమాపత్రికకనుపఁబడినదిఇదిజనులకుమహోపకారమగుశాస్త్రగ్రంథము-కానియిదిసాంగముగాఁజదివి యవగాహనచేసికొని వారియభిలాషతీర్చునంతటిసావకాశ మిప్పటిచిక్కులనుబట్టి నాకుఁ గలుగకపోయినందుకు చింతించుచున్నవాఁడను-దీని వెలగూడకు1-8-0చక్కనిక్యాలికోబైండు-మేనేజరు విజ్ఞానచంద్రిక-చింతాద్రిపేటమదరాసుఅనివ్రాసికొనవలెను

పల్నాటివీరచారిత్రము—ఇది ముందుసంచికలో తెలుపబడును

శ్రీమత్పరదేవతాయైనమః

# ❖ గుంటూరు శతావధానము. ❖

(తిరుపతి వేంకటీయము.)

---

చ॥ కలరుగదా! రసగ్రహణకాముకు లీసభ నెందఱెందఱో
కలరుగదా! మహాకవులకారణకారుణికుల్ మఱెందఱో
కలరుగదా! యథార్థగుణకీర్తుకు లంచును బూనుకొంటి మిం
దులకు వయఃప్రయుక్త మగుదోసము చేసెడిచేష్ట సైఁపుఁడీ॥౧॥

ఉ॥ చేసితిమో! యెవం డెఱుఁగుఁ! జేయనె లేదొ శతావధాన మం
బా! సకలేశ్వరీ! గతము లందఱునమ్మరు నేఁడెటో రసా
భాసముగాకయుండఁగఁ గృపన్ గను "మెప్పటికప్పుడేయిటుల్
దోసిలినొగ్గునీతఁడని తోఁచి త్యజించెదవేమొ శాంకరీ ॥౨॥

ఉ॥ ధారణసేయుపట్టున నె తావకపాదయుగాని కావ్యపుం
ధోరణియందు లేశమును దోడితరంబునపేక్ష్య మొక్క- చూ
పూరకమాపయిన్ గొలుపు మో జగదంబ! యిదెంత! సర్వమున్
ధారుణిదాల్చునీకు బిరుదంబు నెఱింగియు దేవిరించితిన్ ॥౩॥

(వెం॥ శా॥)

చ॥ తల నరయందొడంగెఁ గవితావనితామణియున్ బతివ్రతా
తిలకము నీకుజోడయిన దేయగుటన్ భయభక్తియుక్తఁగాఁ
గల దిఁక ధారణాతరుణి కారుణికత్వపుఁబ్రేమఁజూపఁగాఁ
దలఁచునొ లేదొ!యంచు మదిఁదత్తఱమిత్తఱిఁ గ్రొత్తఁగొల్పెడిన్

ఉ॥ త్రిప్పితి నెల్లదేశములు త్రిప్పినచోటుల నెల్లభంగపా
టెప్పుడు రాకయుండ జయమే సమకూర్చితివన్న యూహతో
నిప్పుడు చేయఁబూనిన యొకించుక గర్వపు రావధానము
న్నెప్పటియట్లనీదుదయయే మదిఁగోరితినమ్మయీశ్వరీ ॥౨॥

(తి॥ శా॥)

## అవధాన ప్రారంభము.

### (1) ఈసభ కృష్ణదేవరాయనిసభ.

మత్తకో॥ ఈసభాస్థలమందుసత్కవు లెల్లెడన్ నివసించుటన్
భాసురంబగుకృష్ణరాయసభన్ సమానముఁజేయు వి
ద్యాసముద్రవితానమెంతయుఁ దత్పరత్వముచేత నో
భూసురోత్తమ! నామతంబది పొల్పుమీఱఁగఁజూడుమా ॥

### (2) నౌకాయానము, తుపాను.

శా॥ నౌకాయానము నబ్ధిభాగమునఁ గ్రన్నన్ జేయునవ్వేళన
య్యాకాశంబున మేఘమండలము వర్షాడంబరంబూనబల్
వీఁకన్ గాలియుఁగూడ రేఁగఁబడవన్ విచ్ఛేసియున్నట్టి దు
ర్భీకుల్ ప్రాణముమీఁదియాసకలిమిన్ వేరీతులన్ గుందరే ॥

### (3) సమస్యాపూర్తి.

మ॥ పడిమైవచ్చియొకండుమున్నడవిలో వ్యాఘ్రుంపువక్త్రమ్మునః
బడి ప్రాణంబులబాయుచందమున విభ్రష్టాత్ముఁడౌవానిలోఁ
బడి యవ్వానినిబొందరాక విరహభ్రష్టాత్మతుష్టింగనెన్
(విడిచెన్ బ్రాణములాసతీమణియహో! పీయూషపానమ్మునన్

### (4) సరస్వతీ, శిఖరిణీ.

మునీంద్రైరారాధ్యాం నిగమవచసాం వాచ్యమమలాం
బుధేంద్రైరారాధ్యాం సుకవివచసా మప్యసుగమాం
కలాదాత్రీంధాత్రీం సకలబుధనేత్రీం శుభవిధౌ
నమామో వాగ్దేవీం నతసకలవిద్వత్కవిగణాం॥

### (5) హయగ్రీవః —స్రగ్ధరా

సేవే ఽహం వాజివక్త్రం సకలసురనుతం సర్వలోకైకనాథం ॥
భక్తానాంవాంఛితార్థప్రదమతులమహాశ్శక్తియుక్తంమహాంతం,
యంశిల్పిదేవతాభిః ప్రకలితహృదయోవాజివక్త్రోఽణనిన్యే ॥
యోవావిద్యాప్రదాతా ప్రభవతివిదుషాంస్వాశ్రితానాంనితాం
తం॥

త్రిమూర్తులు - కందము.

సిరి సుతునిన్ సిరిమగనిన్ ।
సిరికొమరుంజంపువాని సేవించెద మూ ।
గురు మూర్తుల గురుమూర్తుల ।
విరించిహరిహరుల విఘ్న విలయముకొఱకున్ ॥

(6) లంకాదహనము.

శా॥ కాలుంగాత సమస్తగేహములు వీకన్ను గ్గునూచంబుగా ।
లీలాలంపటులైన రాక్షసులు మేల్మిన్ దక్కదీంద్రడించుతన్ ।
శీలంపుంగనిదైన సీత మదిలోఁ జింతన్ దిగంద్రావుతన్ ।
వాలంబేమగుఁ గాకయంచుఁ గపిశేవన్ గాల్చె లంకాపురిన్ ॥

(7) సమస్యాపూర్తిః

నవయం కుతఃకథంభవయంత్రలాలసా ।
స్నవయస్కతా భరా త్సు మహానపూర్వతః ।
వివరీ చకారసప్రబలావలేపతః ।
(కవయో ౽ ఘనాభవంత్యనయో ౽ పిపూర్వతః ।)

(8) పెండ్లి, (గుడ్డివాండు)! కుంటివాండ్రు,

సీ॥ భోగాలమేళంబు పుట్టెఁడు ద్రవ్యంబు
వెచ్చించి వీరు తెప్పించినారు ।
సంగీతములుపాడుసానులఁ బిలిపించి
భూరిధనంబుగోల్పుచ్చినారు
బాంధవౌఘము నెల్లఁ బరువ్రమైరావించి
వింతగా విందుగావించినారు ।
ఊరివారికిఁ బోరుగూరివారికిఁ గూడ
సంభావనలఁదుష్టిసల్పినారు ॥

తే॥ గీ॥ గ్రుడ్డి కుంటులకొకయింతకూడొసంగ।
వెనుకఁ దీయుచునున్నారు వీరలకట।
యనుచుఁ బెండ్లింటి యెదుటనాహారనంబు।
లాచరించెడి దీనులనరయఁడెవఁడు

## (9) గీరతములోని విషయము.

చ॥ గురు వొకఁడుండె వెఱ్ఱికవి కొండొక శిష్యుఁడువానిఁ బట్టిత
త్పరుఁడయి సేవసేయుచు నవంచనమై గడియించెవిద్య, య
క్కఱయయది తీరుపిమ్మటఁ బికంబయి కాకముఁ జేసెదేశికున్
సరసులు పైచరిత్రమును సర్వము గీరతమందుఁ జూడరే॥

## (10) ప్రకృతకవులచరిత్ర,

చ॥ తిరుపతి వేంకటేశులను దేశికబ్రహ్మ మనీషి చెప్పవ్యా।
కరణముఁ దెల్గు దేశమునఁగల్గిన పట్టణసీమలందు న।
బ్బురపు శతావధానములు భోరన జేయుచుఁ గీర్తిఁగాంచినా।
మరయఁగ మాచరిత్ర మిదియంతయు జాతకచర్యఁజూడుఁడీ।

## (11) పిడుగులు, వాన, మంశిగణనికరము

దడదడఁబిడుగులుదగఁ బడునపుడున్
బెడిదపుఁజినుకులు విడివడి శిలలున్।
బడనెడనెడఁ దగుపథమున నడువన్।
జడిసిరిమనుజులు జడి యురవడికిన్॥

## (12) సభ నెఱవేఱిన పిదపసభ్యులమోదము

శా॥ మామిత్రుల్ భగవత్కృపావశత సమ్మానమ్ముఁజూపింపనెం
తో మోదమ్మున సజ్జనుల్ వెదలఁగానుండున్ సభాంతంబువి॥
ద్యామోదంబది లేని మూర్ఖులకు నంధప్రాయమై యుండు నే।

భూమిన్ జ్ఞానమె కారణమ్మగుఁ గదా పొందన్ గళామోదముల్ ॥

(13) అభిమన్యు మరణమువలని సుఖదుఃఖములు

ఉ॥ కౌరవసేన నెల్లఁ ద్రుటికాలములో నణపంగఁగల్గు బల్
శూరుఁడు శౌరియల్లుఁడని శోకము పాండవులందు చుండఁగా
గౌరవసేనయింక బ్రదుకంగలదంచు సుయోధనాదులా
కారవుగుప్పి దక్కరి యఖండుఁడు పార్థసుతుండు ద్రెళ్ళఁగన్ ॥

(14) సమస్యాపూర్తి

క॥ నాఁడుపురాచారమ్మన ॥
బాడబులకుఁ జెప్పె మాంసభక్షణ మగుటన్ ॥
బాడియని యెంచి యొక్కటఁ ॥
(గోడిన్ బ్రాహ్మణుఁడు పట్టిగుటుకున మ్రింగెన్)
(ఇందు పకోడి అనఁగూడదు)

(15) కంచికామాక్షి—శార్దూలః.

శ్రీకామాక్షి! గుణోదధే సురనతే సర్వేష్టసంపాదికే,
విద్యాకైరవ కౌముది శ్రిత మనస్సీమంత ముక్తామణే,
శ్రీ కాంచీ పురవాసినీం భగవతీ మామ్రామగవాసాంకృపా,
పారీణాం భవతీం భజామి సతతం తామాదిశక్తిం పరాం ॥

(16) వేంకటేశ్వరుఁడు,

క॥ శ్రీరామాకుచయుగళీ
నీరేరుహముకుళములను నగడించెడి యా
శూరుని వేంకటునగను
శ్రీరంజితు వేంకటేశు సేవింతు మదిన్ ॥

## (17) శ్రీరామానుజస్వామి.

మ॥ అల రామానుజమూర్తి దుష్టమత హాహాకారముల్ మాపిని
ర్మలమాబోధసుధాన్నశేషమున సామ్రాజ్యంబు శిష్యాళికి
మ్ములఁ జేకూర్చెను హాహా మహాత్ముఁడతని సమ్మోదమ్ముమై మ్రొక్కి ని
ష్ఠుల కళ్యాణపరంపరల్ గనుట యెవ్వారిప్పుడే యోగికిన్॥

## (18) కవితను వనితగాఁ జెప్పుట.

సీ॥ పదచమత్కారంబు పరికింపవిల్లెడి నాదుఁ
బదచమత్కృతి యింపుఁబరికింపవిల్లు
సద్వ్యయానంద మందానహిల్లుచునుండు
సద్వ్యయానంద మిందానహిల్లు
వృత్తిశయ్యాదిక శ్రీమించునందిందు
వృత్తిశయ్యాదిక శ్రీరహించు
బాధసంబంధ మెప్పట్లఁ జొప్పడెడి
నెప్పట్లబాధంపు సంబాధ మొప్ప

తే॥ కలుగు సదలంకృతులునాకుఁ గల్గుచుండు
నింపు సదలంకృతులుగాన నింతిసాటిఁ
గవితఁబోల్పుదు సుకవులు కవుల సమయ
మిట్టిది యటంచు నెఱుఁగుండీ దిట్టలార॥

## (19) సమస్యాపూర్తి.

తే॥ నరగ నాసేన యింతేన యునసరించ
తాఱునూఱయ్యె మాఱుతాళ్ళ రహించె
నాఱునదియును బదియునాఱు చెలఁగెఁ
(నూఱుకఁ దాఱునగఁ దాఱునగ నూఱుకుటయ్యె॥)

## (20) దేవీస్తుతి.

క॥ దేవీ నినుసేవించెద
భావమ్మునయందునిలిచి పదములుస్మృతికిన్
రావింపుము కావింపుము
భావములేనట్టి మాదుపద్యమ్ములకున్॥

## (21) శృంగార మెంతవఱకు వర్ణనార్హము.

సీ॥ బాహ్యమాభ్యంతరవ్యాపారమునుగూడ
వర్ణింపవచ్చును బ్రౌఢగతిని
నౌచితి చెడకుండ ననుగుణమ్ముగను
గచాదివర్ణనలు సేయంగవచ్చు
నుచ్చరింపఁగ దేశయోగ్యంబులై యున్న
పదములుగూర్చి చెప్పంగవచ్చు
పచ్చిశృంగారంబు వర్ణించునెడ
రూపకాతిశయోక్తితో నతుకవచ్చు

తే॥ గీ॥ ననుచుఁ బ్రాజ్ఞుల యూహలున్నట్టులాక్షు
ణికుల కబ్బములనుజూడఁ బ్రకటితమగుఁ,
బ్రాజ్ఞులైన కవీంద్రులిప్పట్ల నోరు
మూసికొని యుండుటయె నాదు ముఖ్యమతము॥

## (22) ప్రకృతావధాన విషయమున నప్రాజ్ఞుల యవస్థ.

మ॥ ఎవరేనీ యవధానమందభిరుచి న్వీక్షింపఁగా లేరో వా
రవశత్వమ్మున నెట్టులో నిలుతు రగ్న్యగ్రధానమందిచ్చతే
ని వివేక్యగ్రణి యగ్నిగుండము దరి న్నెమ్మిన్నిలన్నెర్చునే
సువిశేషంబు రహస్యవేదులకుఁగాఁజూపట్టెడిన్ సత్కవీ॥

## (23) గులాబీపుష్ప.

క॥ సుమములకు నెల్లఁ దొడవై
కమలమ్ములఁ బోలుచునుచుఁ గప్పులుసుతింపన్
విమలారుణకాంతులచే।
సుమహితము గులాబిపుష్ప సుమనోహరమై॥

## (24) ఎండుచెట్లు—విధవలు.

శా॥ ఎండై బెండయి పడంగ నొప్పినలసి వృక్షాలముల్ పృథ్విపై।
హాహాహా! కడుమండమోపులకు నాయుర్దాయమూతాపుగన్
రెంపన్ వంటకమొసర్పసాధనమగున్ వేయేల తజ్జాలముల్।
నింపారన్ జగిరించువే విధవ పెండ్లిండ్లాడరంగాఁ జేయుటల్॥

## (25) గ్రామోఫోను,

కం॥ ఫోనోగ్రాఫు బయాస్కో।
పానికమైయుండుకతన పతిముద మొసఁగున్।
గానొక యంత్రము దనరున్।
గ్రామోఫోనటంచుఁ గోవిదులందుర్॥

## (26) సమస్యాపూర్తి

యామద్యాతితు గతాప్రియాసయునతస్సాబ్యాపినాయాతివై।
శీతాంశుః కిరణోత్కరైర్నభ ఇతస్సర్వత్ర భాభాసతే।
ఆగచ్ఛత్యతి వేలమిత్యతితరాం నేత్రేణ మేహాలిక్షి।
నిద్రాణైతి నిశానయాతి తరుణీనాయాతి కాయాతనా॥

## (27) తిరుపతి వేంకటేశ్వరులు—కొప్పరపుఁ గవులు

చ॥ తిరుపతి వేంకటేశులును ధీవరమాన్యతఁబోల్చునట్టి కొ।
ప్పరపుఁగవీశ్వరుల్ కలుగు భాగ్యముగల్గిన యాంధ్రభూమిదా।

## 16 శ్రీరాజావారు.

“శా॥ రారాజుల్ వశవర్తులై మెలఁగఁగా - - - సారస్యసౌఖ్యపు
నుద్యోగంబు సామాన్యమే” (9 వ పుట)

ఇది వర్తకాలికంబు, ప్రకృతమీలికంబు సమన్వయింపుడు-

“-దూరంగ వ్రాయు చుండఁగనె-” (8 వ పుట)

ఇది ప్రాసబిగ్గులోఁగూడ దూడ,

## 34 సూర్యాస్తమయము.

“క॥ సూర్యాస్తమయము నంగల౹ ధైర్యముచే మానవతులు
దమవిభులకుఁగాం౹ చౌర్యము మన్మథసంగరి౹ శౌర్యము గను విభుఁ
గూర్మిసలుపుదు రహహా” (12 వ పుట)

ఇది కవుల లోకజ్ఞాన విశేషము కాఁబోలు! షోలు! షోలు!

“- - -సహా ప్రతిభూపా-” (13 వ పుట)

ఈ సహప్రతి సంస్కృత పదమా! ప్రతికి సంస్కృతమునఁ బ్రత్యేక ప్రయోగ ముండదు, తెలుఁగందునం, హా, గురు వుగాదు, సరిగా నది తెలుఁగు పట్టునను! కావున దీనిపని యధోగతికి రాకలేదు,

“- - సంతోసంబు గలాదటంచు” (18 వ పుట)

ఇది “గలాగటంచు” గా దిద్దుడి! అన్వయమ్మాయము చేడినది. దీని కేమి యా పద్య మునకే క్రమమయిన యన్వయము లేదు. ఇంత నేకములన్వయశూన్యములు కలవు-

## 12 సంగీత సాహిత్యభేదము.

“క॥ సంగీతము సాహిత్యము౹ సంగా నొకభేదమును౹ నా! తత్త్వ
ఖ్యాతి | సంగము భిన్నమొ! వానికి | సంగతమొక పెద్దగలదు
స్థానము జ్ఞానికి”. (9 వ పుట)

దీని కర్థమేమో!. ఆహా! యింత సుళువైన విషయము నెట్లు చెప్పఁ గోరిరి, ఇట్లుండ 47 వ పుటలో నీపంక్తులు వ్రాయించిరి-

“అప్రస్తుత పూర్వంబగునాఁటి వేణుగానంబువిను తమకంబుననుఁ -”

దానిని కనుటకు దృక్కాయుండవలదా! ఉన్మాదముతోనిదియుఁ బైపద్యము చెప్పుటలేదా! మఱియు

శ్లో॥ శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గానరసం ఫణీ"
అన్నచో విశేషార్థముండుటచే నీశిశువులు బాలకవులు గాఁబోలును.
లక్షణవిరుద్ధముగాఁ జెప్పుకవి.

"శా॥ ప్రాసంబుల్ యతియుల్ విరుద్ధగతిశబ్దంబుల్ ప్రయోగింపుచున్,
వీరాసంబుల్ మొలిచెట్టినాముసుము మేమేమాచు నందుందుని,
ఘోర్వాసంబొప్పంగ నువదారు కవులైసద్యంబులన్ జెప్పినన్,
వాసిగాగన్ కవిశ్రేష్ఠుల్ సభలలో వర్ణింతురే వారలన్ (60 వ పుట)

ఆహా! చిలుక్క కవిశ్రేష్ఠులు వారిని వర్ణింపరఁట! యతిప్రాసములు ప్రయోగించుటనాఁడే తప్పని చెప్పటిసాహసమునలనఁ దెలుస్తున్నది, విరుద్ధగతిశబ్దములు ప్రయోగించుట తప్పగాని యతిప్రాసము లుంచుట తప్పగాదుగదా! అటునిక నొకలాగున్యాయము దగా! కానిండు, వీరాసంబుల్ మొలిచెట్టిన రామకృష్ణకవి నెందులకు వర్ణించినారు, 65 వ పుటలో 28 వ పద్యమునూరుకొనుడు, అందు రామకృష్ణ తానే" యని సభలో నెట్లు విక్రమించినారో తెలుపుదురా!

చ॥ తెలియనివన్ని తప్పులని దిట్టతనాన సభాంతరంబులన్ ।
పలుకఁగరాదురోరి! పలుమాఱు పిశాచపుఁ బాడెగట్టి! నీ
వలికిన నోట మన్ముకడ భాగ్యమటుంగవు బెద్దలైనవా!
కల నిరసింతురా! ప్రసవదగ్ధసా! విరసా! తుసా! బుసా!

చ॥ ఒకనికి విద్యమంటినయు నొప్పగుఁదప్పులు నాకు విత్తమం ।
కొకనికిఁదప్పుఁబట్టఁ బనియుండదు కావున తప్పుబట్టినన్ ।
మొకమటు క్రిందుగాఁదిగిచి ముక్కలుపోయిరు నిప్పకత్తితో ।
సిక మొనలంటఁగోసి మఱి చెప్పఁగ నోపుదు మూఢదన్నియున్ ॥

తెలిసినదా! ఇంతటిసాహసము, తానొకని నాక్షేపించఁగలఁడట! తననొకఁ డాక్షేపింప వీలులేదఁట! తెల్విగొన్నఁ గచే నెవఁడేనిఁ దలఁచుఁడగని ప్రయత్న మొనర్చినచో నతనికిఁ బరాభవముగూర్చెదఁట! విస్తరముగ వలసినచో శ్రీగురుజాడ శ్రీరామమూర్తిగారి కవిజీవితములు చూచుకొందురుగాక, పైపద్యద్వయమునుబట్టి యీ తెనాలి రా

పాకృస్తకర్తిర మానములు నడచేసి "నేనే" యని పొక్కుచుఁగినవాఁడేనా ! కాఁడా ! అతఁడిని మాయపన్నిండుమ నది యభ్యాసమని నొడివఁదెల ! సమస్తుఁడేయ చేసినను జెల్లుఁగాక ! అనవరులను మనమేమనుకొన్న నేమిలాభము.

శా॥ వా ! సింగన్న కవీశ్వరుల ! భళిరా ! వహ్వా, వహ్వారే ! మీ నృథా
యూహించెద దూరు ! నస్వర్త్పులు దురభ్యాసమ్మునన్ గోసన్నుటే
మానమ్ముల్ వెలిపెట్టగా యెఱుఁగరే మీ రిప్పుడే వ్యాధియు
వ్యాపించె బాపు రేపు త్రిమూర్తిగనలేక బాత్రి బుగారాందోక్కో ॥

పోనిండు వైనన్యము మావిూఁదికేన్మైనఁ గాక వ్యాసముకలెఁ దగుగామన్న దేవో కిపాఁకిందెము, ముఖ్యమైనది నడచిపెండెదప్పుఁ గోటకము, చెప్పలుండవు మాకికత్వమున ననుటము, రాజానుకంజన పుడచ్చినను గ్రాధమునకువ్వ ప్రసంగమునులోను గాఁచలకన్నదియును మానములు నడపట్టుటు గాకుండినాఁ ! తేసవోఁ చెందిర నెందుకు ! అది పూర్వకాలాన్యాసకమేకదా ! పూనిందు మానముదప్పినగదా ! సమయనను మారట్టి పంకనకున్నను మాత్రాంతలు మున్మర్పిందనిగా నస్తుండిముదున్నదికదా ! అట్టివారో వెనుకముందు విచారింపక యూహ్యఘాత్రసంగ మెందులకు అదెదురభ్యాసమని యుతిఁగియూను మాసఁగుండు నందులో నేలచోఁగఁబడెదను ! ఇదిగాక మమ్మకోరిన యాఁశమేమి ! మారిచ్చినయు త్తరమేమి ! ఏమికర్త్రమోగాని మామాలఁజూచినను, నాటకముఁజూచినను సర్వత్ర యాప్రస్తుతప్రశంశయు కనపట్టునుకదా ! సత్యముఁగోరిన దానికి మారుచెప్పిన యుత్తరమెంతలోన్యముగానున్నదో చూడుకొనుఁడు.

## 72 సూనృతము.

చ॥ సలలితరీతిఁ జెప్పెదను జక్కఁగ గాటకు నూఱుపద్యముల్ ।
వలసిన యుత్త్రా ప్రాణముఁగల వాఁడొకఁడుండెను నంచు మున్ను నే ।
బలికిన వాఁడ నిప్పుడు నబద్ధము లేక రచించినాఁడ వా ।
రలు లిఖియించె జగయున రాజన రేణ్య మదీయదోషమే ॥

(18వ పుట.)

సూనృతమున కేవలు మహారాజులు హరిశ్చంద్రాదులు నిదర్శనముండఁగా నందులకు మారే నిదర్శనముకావలెనా అగుదురుగాక, అడనరిద్దమైన యుత్తరమేనా కానిండు, మారీపద్యము సుంటూరిప్రస్తావనలో వ్రాయక.

ఉ॥ చేయుటకొక్క గంట యని చెప్పిన దొక్క దినంబు నుండఁగా ।
వ్రాయుటకొక్క గంట సరివారలలో సమధానపాండితీ ।
స్థేయముకొక్క గంట యను వేంచిన పెద్దల గారవించినన్ ।
ఓ యని గంటయో వ్యవధి యుండవలెన్ ధరణీపురందరా ॥

అని చెప్పిన పనిచేయునప్పుడు చెప్పకొనుట యెందులకు సహరించుకొనుట యెందులకు జోరగా నూన్పెను, ఘల్లుమ్మనిపిలిచిన నెల్లమ్మ పలికినట్లున్నది, ఇంతయాసం బద్ధపుఁదల నొప్పి పిప్పికిని విూవు చెప్పటకేమి గాని యీపరిస్థితియందు వాక్యములంగూర్చి యనమను శంకించునిండుటను నాయుగదానస్త్రజము వాదముచున్నది. ఈయస్త్రజమే దీనినుండి విరమింపనీదన్న దని చదువరులు గ్రహింతురుగాక. ఆధునికసమయములో వారసులు వేదసుట శాస్త్రములుకొఱకందురా అందులకు నావిమ సమ్మతమే కాని యాధునికసమయములోఁ నింతవిస్తృతము ప్రసిద్ధులఁగా నుండరు, కలసినవారు గ్రంథములకలన నెఱుఁగాదురుకాక, మాకుండు వైదికశిష్యులజీయరు సంగమేశ్వరశాస్త్రిగారు విద్యాస్వరూపమునుగూర్చి చెప్పఁడనిన నెట్లు చెప్పిరో--

విద్యాస్వరూపము - కందము.

కం॥ విద్యాస్వరూపమొప్పఁగ । విద్యాగానంబుఁ బొగడె వేమకవీంద్రా ।
వైదికుల సభ్యమతి సంగ । వాదోద్యమసూనుఁ డాలు వసుధాధీశా॥

(74వ పుట.)

ఎందుకీకవనము, విద్యాస్వరూపముకొఱకా వ్రాసెను, దానికి పాఠశాలలో రానటె నా అంతర్గతములు ... గాదమునుపట్టిన్నచో సంగతులెలాగో నెన్న యు విూనుపట్టిన్నచో సరస్వతికిఁ బలియునదియును జెప్పకపులను బెంపేము లుండఁ గావలసివచ్చెఁగా! పోనీయు శాంతింతుఁ గాక.--

మ॥ అయథార్థంబనుచుంటుఁ గాక నిజమార్గంబునుద్ధరింతుఁ గా ।
క యాశంబందెదుఁ గాక సత్కవిని కాకవ్యాఖ్యాతలాత్మీయుల ।
గయినే యన్ బ్రయతించుఁ గాక జగతీకాంతుల్ కలావేద్యులై ।
దయతోఁ బ్రోతురు గాక విద్యల యథార్థజ్ఞాన సంపన్నులై ॥

పం॥ శగిరి కృష్ణద్వైపాయనాచార్యులు.

తే॥ అలుగురుసంగడీలతో నన్నబాలుఁ, డొప్పుషణ్ముఖుయుక్తిఁ జెన్నొందె దీప్తిఁ
బండితుండగు నవ్వసిష్ఠుండువోలెఁ, దల్లిదండ్రులచిత్తముల్ పల్లవింప

వ॥ ఇట్లు శేర్క్షని యంతఃపురోద్యానవనంబునం బాలకులు క్రీడింపుచుండ. 10

సీ॥ సంగడీల దిగీశసామ్యంబుగావించి తనరారుఁ దాఁ బురందరునిభాతిఁ
జెలికాండ్రఁ జుక్కలఁ జేసి తానచ్చోట రాకాసుధాకరప్రాయమొందు
మిత్రులనెల్ల భూమీధరంబులఁ జేసి సురనగంబై తాను సొంపుమీఱు
నెచ్చెలులం గ్రహనికరంబుఁ గావించి తనరారుబాలసూర్యునివిధమునఁ
బొంతుకాండ్రను సురబృందముగనొనర్చి, గరిసుఁ దనరారుఁ దాను శంకరునిలీల
వెలయుహితులను భటులఁ గావించి తాను, కుంతలాక్షిసుఁ డగుచు బాలుండు మెఱయు.

వ॥ ఇట్లు బాలచంద్రుండు సుహృత్సంఘంబునుం దానునుం గ్రీడారసంబునం దేలుచు
న్నంత. 11

సీ॥ సచివసైన్యాధీశసామంతనరవరుల్ మది ననుగ్రహమున నెదురుచూడ
వందిమాగధులకై వారముల్ బిరుదాంకగద్యపద్యంబులఁ గలసిమెలఁగ
సమయసిద్ధాంత భాష్యప్రమాణార్థముల్ విద్వత్సమూహంబు విస్తరింపఁ
గాన్యర్థభూపసంఘములసందడిఁ బాయ భటులు కొందఱు బరాబరులు సేయ
నింపుకొలువుండెనాయుఁ డుద్దండలీలఁ, దనర సైతాంబికాసహోదరుఁడు గండు
కన్నమత్స్మనరుండు నుత్కంఠ భావ్ర, గుంటుమన్నింప నొకపేటి నుండెనచట. 12

వ॥ ఆసమయంబున. 13

శా॥ లావణ్యాంబుధివీచికాశితమహాలక్ష్మీకరాంభోజ న
త్యావర్జన్మణిపుత్రిఁ బంచశరమంత్రాధారచిచ్ఛక్తి స
ద్భావావేశితమోహవల్లి గతిహస్తప్రోజ్వలచ్చారికా
భానం జేర్పడవచ్చు పుత్రిఁ గని యుత్పన్నప్రమోదంబునన్. 14

తే॥ "బాల! సద్గుణజాల! దయాలవాల! శైశవాలోలఖేలవిశాలశీల!
రతికరాంభోజపాంచాలకుతుకమూల! నీలనీరదవాల! మంచాల! రావె". 15

కం॥ అనికన్నమనాయుఁడు తన, తనయామణిఁ బిలిచి బాహుదండంబులు చా
చిన నెమ్మొగమునఁ జిఱునగ, వొనరఁగ మంచాల సముచితోల్లాసమునన్. 16

చం॥ లలితసువర్ణనూపురఝుళంఝుళ లంబుజరాగమేఖలా
వలయనవీనశింజితము వాద్యనదింపఁగ నొమ్ముఁగమ్మిపై
నలరినముంగురుల్ మధుకరావళికాంతివహింపఁ దండ్రి నిం
పలవడఁజేరి యంకమున నాదర మొప్పనసించి యుండఁగన్. 17

కం॥ మన్ననఁ గన్నమనాయుఁడు, గన్నతనూజాతఁ బ్రేమఁ గౌగిటనిడి నీ
కన్నమహోత్సవమిఁక నా, కున్నదె? నన్నన్నజనని! యూహింపంగన్. 18

తే॥ అనుచుశిక్షింబమూర్ఖన యబల! నీకు, దగినవరుడెవ్వఁడుగలండొ? తన్నియమిని
శిష్టునిజ్ఞునలంకరించెదవొకో? వాని, మదిఁదమన్నించి మూడ బ్రహ్మనువశించెదో. 19

ఉ॥ శీలమువారియింట నొకచిన్నికుమారుఁడు గల్గియున్న నీ
బాలికనిచ్చి సమ్మతి వివాహము సేయుచు బంధుజాలముల్
మేలనఁ దొంటిపుట్టువున మించినచెన్నుని బూజసేయఁగాఁ
జాలనివాని కేక్రియఁ బ్రశస్తము నొందుఁ బదుత్సవం బిలన్. 20

తే॥ అనినఁ బేర్కొఁడు దరహసితాస్యుఁడగుచు, నిక్క యొదుర కక్క కన్నమ నేనిఁ జూచి
భావుకా! యిటులింకొక పారిపొక్క, తొలఁగక యధార్మమున బంధువుండవైన

కం॥ నిండినసభికులువిద్వ, న్మండలియును వినఁగఁ బల్కు మాటలధైర్యం
బుండినఁ దలయెత్తుము లే, కుండిన నీసభకు దోసిలొగ్గుము బావా!. 22

తే॥ అనినవినిగండు కన్నమమనుజవరుఁడు, "వినుము పేర్కొఁడ! నావంటివీరవరుఁడు
పొల్లుమాటలచేఁ బ్రొద్దుపుచ్చునెట్లు, లోకఁడు నీయింటబాలకుం డుండెనేని. 23

కం॥ వేయేల మనస్సు బ్రహ్మ, నాయుండేసాక్షిగాఁగ నడిపింపుము వా
లాయమిది తప్పఁ దోఁచినఁ, బోయెదనే బాలుఁడున్నఁ బొడఁజూపుమిఁకన్. 24

ఆ॥ అన్న మ్మటన్న భయములేశమాత్రములేక, పేరినేఁడు భటుని దేటిచూచి
"యంతిపురికి నేగి యతివేగ కన్నము! బాలునిటకుఁ దెమ్ము పరఁగ బొమ్ము." 25

మ॥ అనినం గన్నమదాసుఁ డేగి భవనోద్యానంబునన్ నెచ్చెలుల్
దనుఁగొల్వన్ విహరించుబాలుని మహోల్లాసంబునన్ రత్నమం

దనవద్యాభ్యక్తగాత్రుఁ జేసి తనవెంటం దెచ్చె వేడ్కన్ సుహాం
డినవంశాగ్రణిఁ దెచ్చినట్టు లఖిలాశ్చర్యాత్ములుం జూడఁగన్॥ 26

సీ॥ తరుణారుణాబ్జసుందరపదంబులఁ గింకిణీశింజితంబు రాణించి మ్రోయ
నంభోజరాగరత్నాంచిత తప్తకాంచనకటీసూత్రయుగ్మయము వెలుఁగ
స్థూలముక్తాఫలస్ఫురితకుండలదీప్తి గండభాగంబుల గంతులిడఁగ
మరకతస్థగిత హేమమృగేంద్రనఖ్రి మంజులవలయద్యుతుల్ గలయఁబర్వ
నూసిదెపసండిజిలుఁగు చల్లాడమమర, పన్నీతాంబరము వలగ్నమున బిగియ
రత్నచిత్రితసితకరాగ్రమున హస్త, పంకజములంకరించి యుబ్బాలుఁడలరె 27

కం॥ తన సంగడీలు వెనుకొని, చనుదేరఁగ సుమశరంబు పంగతి జిగివ
చ్చిన పూర్ణచంద్రబింబము, బనరొప్పిన బాలుఁజూచి రాశ్చర్యమునన్॥ 28

ఆ॥ "పూర్ణసుముదమిత్రుఁ బోలినబీరుం, బాలనందనుఁడను బలుకఁదగునె?
కొనరి జలధి నొక్కఁడుక్కఁడాఁగినవానిఁ, గలశజుండటంచుఁ బలుకుపగిది॥ 29

కం॥ బాలుఁడు ప్రసాదమున నెల, బాలుఁడు జితపరగిరిత్రిపాలుఁడుఁ శర్వ
ద్బాలుఁడు గుణఘనభవజం, బాలుఁడు బాలుండె? నామమాత్రముతోడన్"॥ 30

కం॥ అని సభికులు వినుతింపఁగ, జనపాలకవరుల కగ్రజన్ములను వం
దనమాచరించి వెసఁ దన, జనకుం డింజేరి యంసకీశం బెక్కన్॥ 31

కం॥ కూరిమితో మతసింహాక్షి, కోరము గిరి నెక్కుపగిది గూర్చిన నిజప
వ్యోరువు నెక్కిన బాలుని, గారవమునఁ గౌఁగలించె గాఢప్రేమన్॥ 32

ఉ॥ ఆసమయంబునన్ నృపులు నాప్తులు బంధుపురోహితాదులు
ల్లాసముదక్క "నాయఁ పకలంకుఁడు సత్యధనుండు నన్నబా
ణాసురగర్వఖండి నిజమంచుఁ దలంతుము నేఁడు తద్వప
ర్యాసముగాననయ్యె"నని యందఱు మోములువాంచి కొక్కటన్॥ 33

కం॥ "కంఠమునఁ బుట్టుబాలుం, డుండంపగఁడంచుఁ జంపనూహించి సము
ద్దండతఁబం దితివని భూ, మండలమెఱుఁగంగఁ జెప్పె మనము వినంగన్"॥ 34

కం॥ అను దనుజనుజలాడెడు జనములఁ గలయంగఁ జూచి సర్వజ్ఞుఁడు గా
వున వారికంచుఁ బాపఁగఁ, జనునని చిత్తమునఁ దలఁచి సక్రోధుండై॥ 35

కం॥ అంతట బ్రహ్మనాయుం, డంతకునింబోలి కన్నమాఖ్యునిఁ గోపా
క్రాంతవిలోకనములను, ద్భ్రాంతగతింజూచె నతఁడు ధైర్యస్ఫురణన్॥ 36

తే॥ తనకుభయమునఁ గన్నమదాసు మ్రొక్కి, నాయఁ డబ్బాలుఁజూపి "కన్నమ మహో
గ్ర, శూలమునదింపవలయు నీబాలిమాలి, చాటి చెప్పితినీకు ముమ్మాటి" కనిన॥ 37

ఉ॥ "దేవ! భవన్నియోగమున దేవసమాను నరణ్యవీథి ని
ర్జీవుని గాఁదలంచి పరిశీలన చేయక పాఱవైచితిన్
ద్రోవ భవత్సహోదరుఁడు దోషిగ బాలుని దెచ్చెఁ గాని నే
నేవివరంబెఱుంగ జగదీశ్వర! వందనమాచరించెదన్॥" 38

వ॥ అనిపలికె.

చ॥ పురపురఁ బొక్కి పౌరులు "విభుండిటు చేసెనె? తత్స్వభాజనుల్
సరసులె? యూరకుండిరి విచారము నొంద కెంచినట్టి యా
దారయొకండైన నొక్కపెడతో వివిధింపఁడు దైవమిట్టిదు
స్తరమగు కర్మకోర్చునె? కృతఘ్నులు వీర,, లటంచు దూఱఁగన్॥ 40

కం॥ కన్నమదాసును భటులును, "జిన్నికుమారకునకింత చేసెనె దైవం
బెన్నఁగఁ గరుణామతి మన, నున్నం డా నాయఁ డూరకుండునె" విననన్॥ 41

ఆ॥ అనుచు దిశలు నొందియంతరంగంబుల, జాలిమాలి యోర్వఁజాలలేక
కన్నుఁగవల బాష్పకణములు దొరుగంగ, బాలు నెత్తికొని పిఱాళిఁ జనిరి, 42

వ॥ ఇట్లు బాలు నెత్తికొని సంగడీలు వెనువెంట నడువఁ బురంబున కనతిదూరంబున సర్వేశ్వరచట్టను సంజ్ఞగలవిశాలశిలాతలంబున నమర్చిన శూలంబు సమీపంబునకుఁ గొనిపోవునవసరంబున. 43

సీ॥ గండానఁ బుట్టినకసిగందు నడవిలో నునిచి తేనోపునే యనెడివారు
బాలుబల్మిని జంపఁ బరులగండములెల్ల నడఁగిపోవునె ధాత్రి ననెడివారు
కన్నపుత్రుని జంపి కఠినాత్ముఁ డుండియు లవని సుండెఁగ నేల యనెడివారు
కూర్మిముద్దులబాలకుని చావు వీక్షించి మన మేల బ్రతుకంగ ననెడివారు
నాయఁ డీపాపకర్మమునకు సహించె, మనలనిఁక నేమి చేయునో యనెడివారు
చేరి యాబాలవృద్ధులీయూరిలోనఁ, బ్రాణముల నెట్లు భరియింతు రనెడివారు॥ 44

ఆ॥ ఇటులఁబురజనములు కటకటపడి వెంటఁ, దగిలివగల బొగిలిదిగులునొంది
రడవికరుగు దశరథాత్మజు వెనుకొని, యడలు పొరలుఁ బట్ల వెడగులగుచు

వ॥ ఆసమయంబున

ఉ॥ బాలుఁడు వల్కెనిట్లు దృఢభావమునన్ "భటులార! మీరు మి
మ్మేలినవారిశాసనము నించుక తప్పఁగరాదు వన్నునీ
శూలమునందు వ్రేయుఁడిక శోకము మానుఁడు ధాత్రి సర్వము
ర్వ్యాళికిఁజావు నిక్కమగు" నన్న రయంబునఁ దోడి నెచ్చెలుల్

కం॥ మున్నవతోనిట్లని "రో, కన్నమ! రాజాజ్ఞ మీరఁ గాదర మే మా
యన్నకు విధించు శిక్షయె. మున్నుగ మాకే కాలమునఁ జేయు మొగిన్ 47

ఆ॥ జలధిఁ జేరఁబోవు జలముల క్రియ మేము చెన్ను నందుఁ జేర నున్నవార
మనిన భటులు "విభుని యాజ్ఞ బాలున కెకా. కేలకలుగు మీకు శూలనిహతి"

మ॥ అనుచుం గన్నమఁ నీడునున్ భటులు శోకాక్రాంతులై బాలు
నెక్కొన గాఁ బట్టి నిశాతశూలమునదిక్కుల్ పిక్కటిల్లంగ భ
గ్గన హాహారవ మొప్ప వైచిరి తదీయాంగంబు వజ్రాకృతిన్
దనరన్ శూలము భిన్నమై తొరఁగెఁ దద్ధాత్రీస్థలిం జూర్ణమై

ఆ॥ ఆయుధముల నేయ గాయముల్ పడవయ్యెఁ నట్టి బాలు గాత్రమట్టి చూచి
భటులు వెఱఁగునొంది పరికించి వడి నేగి, పతికి నచట విన్నపంబు సేయ

కం॥ వినినాయఁడు మానంబున, జనుల దెసం జూడకున్న సరభసమునఁ బె
ద్దన మొనలైన సభాస, ద్ఘనులిట్లని పల్కి రధికగౌరవ మొప్పన్

కం॥ "ఎవ్వరికిఁ గండంబులు నిం, దెవ్వరిఁ జంపంగఁ జాలు నికి దైవము తా
నెవ్విధి గల్పించెనో యది, నివ్వటిలుం గాక నితర మెట్లగు ధరణిన్

ఆ॥ ఏకకాలమున నె యిందఱు సమయంగ, ధాత వ్రాసెనేని తప్పఁ ద్రోయఁ
దర మె మనకు నిట్టి దారుణకర్మంబు, తొలఁగి బాలునిటకుఁ దోడి తెండు

కం॥ ఈలీల సభికులాడిన, యాలాపంబులకు నధికహర్షంబున న

బ్బాలుఁ డెచ్చెలికాండ్రన్, గ్రాలఁగఁ దత్సభకుఁ దెచ్చెఁ గన్నమ వేడ్కన్

ఆ॥ గంధసారయష్టి ఖండింపఁ బరిమళం, బధికమగును గాదె యరసి చూడ
శూలమున నదింప బాలుని మహిమంబు, మిక్కుటంబు గాదె పెక్కులేల

ఆ॥ జనులు నేత్రపంకజాతంబులను బూజ, సలుపుచుండ బాలచంద్రమూర్తి
సభనలంకరించి చయ్యనఁ బినతండ్రి, యంకపీఠమెక్కె శంకలేక

కం॥ తొడయెక్కిన తనయుని మెయిఁ, బుడుకుచు భావుకుని మోముఁ బొడగని మోదం
బడరఁగఁ బేర్చిఁ డిట్లనుఁ, గడువడి తత్సభికులెల్లఁ గౌతుకమందన్

సీ॥ బావ! మీవంశసంభవులైన శూరులు సత్యవాక్యవ్రతాచారపరులు
భూరిపరాక్రమోదారులు సద్గుణాధారులు శత్రుసంహారరతులు
మహితులు సందేహరహితులు వైరాగ్యసహితులు బంధువిశ్వాసమతులు
ధరణీశమాన్యులు కరుణాసముద్రులు పరమస్వతంత్రులు భాగ్యనిధులు
పలుదెఱంగుల మాటదప్పంగరాదు "బాలునకు నిత్తు నాదుమంచాల" ననెడి
బాసఁ జెల్లింపకుండుట భావ్యమగునె? గండువంశంబునకుఁ గీర్తి కలుగకుండ"

కం॥ అనవిని కన్నమనాయఁడు, మనమందునఁ దలఁచె నిట్లు "మహిని బ్బాలుం
డనుపమగండంబులతోఁ, జనియించె నటంచు విందు సభ్యులు చెప్పన్

ఆ॥ కఠినగండపంక్తిఁ గలిగిన బాలున కాత్మజాత నీయ నగునె ధరణిఁ?
బతనశీలమైన పటుభూజమున నెక్కి, కూరుచుండ నెవఁడు కోరుచుండు

కం॥ అని తలఁచుచుఁ బేర్మినిం, గనుఁగొని కన్నమమనీషి కౌటిల్యగుణం
బున నిట్లను "భావుక నా, తనయన్ నీసుతునకీయఁ దలఁచితి నాత్మన్॥ 63

కం॥ ఇంకొక పద్ధతి గలదది, శంకింపఁగ నేల నిందు సాహసమున మీ
రుంకువగా ధనమిచ్చినఁ, బంకజముఖిఁ జేసికొనుఁడు బాలునకుఁ దగన్॥ 64

ఆ॥ దానిసంఖ్యఁ జెప్పెఁ బూనితి మాయింటి, వరుస నేడుగడియ లరయ బండి
మోసి తెచ్చినంత మొగి నెన్నిమార్లైనఁ, గొలువవలయు ధనము కొఱతలేక॥ 65

కం॥ అనినం బ్రహ్మనాయుం, డనుపమదరహాసవక్త్రుఁడగుచుఁ దన నికే

తనమున భాండాగారంబుననున్న సువర్ణనిష్కములఁ గొలిపించెన్॥ 66

వ. ఇట్లుకొల్పించి. 67

కం॥ "భావుక ! యీకల్యాణము, పావనవిధినలుపు సకలబంధుప్రీతిన్
గావలసినశుభవస్తువు, లీవిధిఁగొనిపొమ్ము తక్కువేమియు నీకున్॥ 68

మ॥ అనిదైవజ్ఞులఁబిల్చి లగ్న మతిరమ్యంబొప్పఁ బెట్టించి సొం
పుననానావిధరత్నతోరణచయంబుల్ చారుకర్పూర చం
దనకాశ్మీరమృగీమదాకలితగంధద్రవ్యముల్గూర్చి శో
భనసౌధాంగణవేదికాస్థలులఁ దీర్పంబంచె సైరంధ్రులన్॥ 69

వ॥ ఇట్లుపంచిన. 70

సీ॥ కస్తూరిచిక్కఁగాఁగలిపినపన్నీట నింపుమీరఁగఁ గలయంపిఁజల్లి
వెలయుముక్తాఫలంబుల ముగ్గులమరించి కాశ్మీరజంబున గడపలలికి
జాతిసేమంతికా చంపకమల్లికా ప్రసవపంక్తులు పైన సొసఁగనునిచి
శాతకుంభద్వారశాఖలనిరువంకఁ బొసఁగ రంభాస్తంభములుఘటించి
నవ్యమరకతమణితోరణములుగట్టి, సమధికదశాంగధూపవాసనలు జెలఁగ
నతులమంగళగీతవాద్యములు మ్రోయఁ, బురముశోభిల్లెఁ బాకారిపురమనంగ॥ 71

ఉ॥ కన్నమనాయఁ డుంకువగఁ గాంచననిష్కములెల్ల లెక్కచే
నెన్ననశక్యమై ప్రమదమెక్కఁగ సుంకరివారితూము వే
నున్నతిఁ గొల్చికొల్చి వెలఁగొందుచు గాదియనించి "లగ్నమా
సన్నమునొందె"నంచు శుభసద్మమలంకరణంబు సేయుచున్॥ 72

ఉ॥ భావుకునింటికేగి హితబంధుపురోహితవీరనాయక
ప్రావృతుఁడైననాయని భయంబునఁగన్గొని కేలుమోడ్చి "యో
పావనమూర్తి ! నీకృపకుఁబాత్రుఁడ యాజ్ఞికపూజ విప్రసం
భావన లాదిగాఁగలుగుపద్ధతులన్నియు నేనెతీర్చెదన్ 73

కం॥ సాలంకృతకన్యాదా, నాలంబనముగనొనర్తు నర్థజనులతో
హేలాగతిబాలునకీ, బాలంగొనిపొమ్ము హర్షభావమెలర్పన్॥ 74

వ॥ అని ప్రియపూర్వకంబుగా నాహ్వానంబుచేసి.

సీ॥ పటహఝ్ఝరీరవప్రస్ఫుటంబుగఁ దూర్యనాదముల్ శ్రుతులకానందమొసఁగ
గణికాభినయమృదంగలయానుగత తాళహతులఁ జిత్తమున కాహ్లాదమొదవఁ
గరదీపికాసహస్ర రుచిప్రతానముల్ నెగడి రాతిరి పట్టపగలు చేయఁ
బుణ్యాంగనాజనాగణ్యాకకన్యకాకల్యాణగీతముల్ కలయఁబర్వ
వందిజనభటనుతితతి సందడింప, గురుతరాందోళికను బెండ్లికొడుకునునిచి
మాన్యజనములు ధవళచామరలువీవ, బ్రహ్మనాయండు పెండ్లికిఁ బైనమయ్యె॥ 76

కం॥ తురగస్యందనసుభట, ద్విరదాదికసైన్యములును వివిధనృసార్థ
స్ఫురితాందోళికములు న, ప్పుర గ్రిక్కిరలంగ సమ్మదంబున నడిచెన్॥ 77

సీ॥ అటు గండుకన్నమక్ష్మాధీశుఁ డాప్తబాంధవమిత్రవిప్రభూధవులతోడఁ
గల్యాణతూర్యసంగతవేణువీణారవంబులు భాంకరణంబులొలయఁ
గాహళధవళ శంఖనినాదముప్పొంగ వందిమాగధులు మిన్నందిపొగడఁ
గరవాలముసలముద్గరకుంతముఖ్యాయుధంబులభటులు సాధనలుచూప
విప్రపుణ్యాంగనామణుల్ వేడ్క మంగ, ళారతులువట్టి వెంటనేతేర వివిధ
సురభిపటవాసచూర్ణవిస్ఫురణలొప్పఁ, జనియెదుర్కొని వరపూజసలిపిరచట॥ 78

కం॥ వరపూజసలిపిబాలున, కురుతరపట్టాంబరమ్ములొసఁగి మహోత్సా
హరసంబువెల్లివిరియఁగఁ, బురమేగింపుచును బ్రమదపూర్ణహృదయుఁడై॥ 79

కం॥ కల్యాణవేదిపై సా, కల్యంబుగ యాజ్ఞికులు సకలవిప్రులు "కా
నల్యాతనయునకీతఁడు, తుల్యుం" డని సేసలిడిరి తోరపుఁగరుణన్॥ 80

ఆ॥ బాలుచేత విష్ణుపతిని బూజింపఁగాఁ, జేసి "కన్యనిటకుఁ జేర్పు" డనిన
ద్విజవధూజనములు దీవించి మంచాల, నెత్తితెచ్చిరచటి కింపెలర్ప॥ 81
కం॥ తెచ్చి తదీయతనుద్యుతి, మెచ్చి సమీపమున వరవు మెలతలు మదిలో
హెచ్చినపరితోషంబునఁ, జెచ్చెరఁ బొడవులిడి వేడ్కఁ జేసిరి పెలుచన్॥ 82

ఉ॥ ముద్దుమొగంబు కెంజిగురుమోవి మొగంబున వ్రేలుముంగురుల్
నిద్దపుఁజెక్కుటద్దములు నీటగు రేజిరునవ్వు లచ్చితో
నుద్దియనంగమించిన మహోత్పలచారువిలోచనంబులున్
దిద్దినయట్టులున్నవని తేరికనుంగొని కెల్లచేడియల్॥ 83

# లక్ష్మీవిలాసము.

## చతుర్థాశ్వాసము.

—:0:—

కం॥ శ్రీకర! రిపుభీకర! సుకుమారాకర! వత్సాపహరణ హాహాంచిత మా
యాకలనచతురతర! రత్నాకరవినివేశ! వేంకటాఖ్యగిరీశా! 1

వ॥ అవధరింపుము తిరువాతివృత్తాంతంబు జనమేజయునకు వైశంపాయనుండిట్లనియెఁ
దదనంతరంబున 2

చం॥ పటికపుఁగొంకులందు మికిపాటెడు గొజ్జఁగినీటియేటి చెం
గటఁ జలివెల్లి బాపొడలు గస్తురిదావల ద్రాక్షతీవ పం
దిటి వలవంక కప్పురపుదిన్నెకడన్ సురపొన్నగుంపు ముం
గిట జిగిమించు నట్టి చవికెన్ సిరి పంచశరార్తి వ్రాలెన్ 3

సీ॥ పరికించిచూచి ప్రాన్పడియొనిక్కి తిరంభ చేష్టదక్కి వసంతచిత్రరేఖ
పులకించె జలవరించు మదిలోత్తమ గొంత కడుఁగాఁకఁదపియించి కరిగె హేమ
కనుగొన వైవర్ణ్యమనుకరించెను దార భీతిచే మిగులఁగంపించె హరిణి
యడరించెనుం మగానశ్రుబిందుజలరేఖ మలసెవిస్వరతనే మంజుఘోష
యతనుసాత్త్వికపరిపాక మధిగమించి, వనరుహాక్షియుండు భావముగణించి
చింతఁ దారును దదవస్థఁ జెందినట్లు, విస్మయమునొంది రీరీతి విబుధసతులు 4

శా॥ శ్రీకల్యాణియవస్థఁ గాంచి యిటులం జింతించు కాంతాళితో
సాకల్యంబుగఁ దత్సఖీమణి పయోజాతాక్షి బిభ్యన్మనో
వైకల్యంబు తెఱంగుఁ దేటపడఁగా వాక్రుచ్చి కేళీవనా
స్తోకక్రీడలఁ బ్రొద్దుపుచ్చెడను మర్మ సూచింపఁ దత్ప్రేరణన్ 5

కం॥ నలినానీవిలసితకగతిఁ నళినీలాలకను బద్మనతనుఁడు విరిగో

లలనాకులపఱచుటఁగని లలనాకుల మట్టివిహ్వలతఁ దూలఁగింపన్ 6

మ॥ ఇటఁబుష్పాపచయస్థలంబున రమాహేమాంగికిం గొంత యా
అటఁ గావింతమటంచు హంసగమనల్ ప్రౌఢోక్తి నొండొర్గము
చ్చటలంబిల్చుచుఁగీల్జడల్ ముడిచి యంచత్కీలఁ జేలాంచల
చ్ఛటలెంతే బిగియించి సంఘటితభూషా భాసమానాంగులై 7

సీ॥ మోముఁజూపవెయంచుముచ్చట సంపంగిఁ దేటిమూడవెయంచుఁ దిలకశాఖి
నగవుఁజిల్కవెయంచునంటినసురపొన్న మాటలాడవెయంచు మమత గోఁగుఁ
దావిమూర్కొనవె యిత్తవనంచువావిలిఁ బ్రేమఁబాడవెయంచుఁ బ్రేంఖణంబుఁ
గేలనంటవెయంచుఁ గురలిరసాలంబుఁ గౌఁగిలింపవెయంచుఁ గడఁకఁ గొరవి
సంశ్రితుదస్త్రైనఁగూర్చవేయని యశోక, మాస్యమధురసమొసఁగవేయనుచుఁ బొగడ
యానఁపడకున్నె? విటపాఖ్యవలరుకలన నలిన! నినుఁజూచి తనుఁజూచినదైన ననుచు

కం॥ శాఖాళికలగతిఁ దేంట్లుహు. శాఖాళికల క్రాయు తరువులకు సిరికొలకుం
దోహదములు కోరకసం, దోహదములుగా నొనర్చి తొయ్యలులంతన్ 9

లయగ్రాహి

చెందొవల కందువల గ్రందుకొనుకుందములు విందొసఁగుసందడిలునందనరవింద
స్యందిరసతుందిల మిళిందకులసుందరులచిందులకుడెందములకుందళములందన్
గొందలిరులోఁగు కురువిందవిరిబంధికులకుంటగొనియుందురుముఖులందఱు ననందా
నందమును జెంది విరులంది చిదుమంగొనఁగ రంద మిరవొంద మకరందములు చిందన్

సీ॥ మగువ! తేనియల కిమ్మగు వసంతపువాఁక దీరున కొసంపెఁగల్ దిగువవలయుఁ
దెఱవ! యీగోరంట్ల తెఱపుఁగాంచి గ్రహించి బరవసంబుననందుఁ బఱవవలయుఁ
జెలువ! యీసురపొన్న చెలువమైనది దీని నిలువమావుల క్రింద నిలువవలయు
వెలఁది! లేమావి కోవెలది కొన్నిలకందువలది మాకంద మావలదివలయు
నవము గానివిమనలచే నచుచుననుచుఁ గదిసి కోరకశోభితాగములగములఁ
నచటఁగోసిరి నెత్తావినలరు నలరు లతిముదమ్మున లీలావసతులు సతులు 11

మ॥ తమకుఙ్ నెచ్చెలియైనలచ్చిపయిఁ గందర్పుండు నవ్యాస్త్రజా

లములెల్లం బోఁడగింపనంచు నవియెల్లం గొల్లగావించు చం
దమునం బువ్వులువిల్చుచుం బటువినోదప్రౌఢిచేఁ బిల్వఁగా
రము దానుక్ర్ బ్రమదానులాపములఁ దత్ప్రారంభసంరంభయై॥ 13

సీ॥ బిసమాలికాసమంజస మానితస్థలాబ్జ సమాజముల నశేషంబుఁ జిదుము
ముకుళాభరణశోభివకుళాచ్ఛమూన గుచ్ఛకళావళుల సమస్తము గ్రహించు
సుకరాలపనకీరనికరామ్రతామ్రకోరకరాశి నోడిసి సర్వస్వముఁ గొనుఁ
గలితాళిధాటి వీలులితాగ్రమల్లికా లలితాభినవ కుట్మలములఁ ద్రుంచు
రాజితశ్యామలోత్పలరాజికెల్ల, బంచబాణుని బాణప్రపంచ మెల్లఁ
బాలుఁ జేయుటఁ బోలె నింపాలు మనిల్చి, పర్వచంద్రాస్య యలరులపర్వ మొసఁగ॥

ఆ॥ బాలికలకబలములఁ దా, బాలికగొన సాగదనుచుఁ బనుచు సుధాంశు
హాలికలఁ గూడి పికుతా, బాలికగావించుఁ గుసుమహారణస్ఫురణన్॥ 14

సీ॥ నాసలశోభనలీలమసలఁ గాటలవర్ణకేసరాక్షతపాళిఁ గీలుకొల్పి
పొసఁగ షట్పదగానమొసఁగఁ బైనుడిపోసి పలితాపుసుంకు లింపొలయఁ జెరిగి
తనువు నూతనకాంతిననువు జొప్పడ సారె జలుసుబుప్పొడుల నల్గులు ఘటించి
కురులు మిక్కిలి తేట సిరులు దేరఁగ దేనె సంపంగినూనె మస్తమునఁ జిలికి
బాలకళ్యాణసూచకం బావహిల్ల, నలరుపొదరింటిలతనూన ననగిపెనఁగి
పెంట్లినూఁ తురుఁ జేసిన పెంపుదోఁప, బాల తత్సమయోచితశ్రీలఁ దేరి॥ 15

సీ॥ "పత్రశృంగారసంపదనొసంగిననీకుఁ బత్రభంగ మొనర్చు పనుల వేల ?
ఫలపాకసౌభాగ్యపటిమ గాంచిననీకు ఫలవిఘాతమొనర్చు పంతమేల ?
సుమనఃప్రసాదనిస్తులతనర్చిలునీకు సుమనశ్ఛిదమొనర్చు తమక మేల ?
రసపోషణవిలాస రతి నెసంగిననీకు రసచాలన మొనర్చు రవ్వయేల ?
యో చిగురుబోణి! యోదాడిమోపమకుచ! యోకుసుమగంధి యోమధురోష్ఠి! దీనఁ
బికశుకవసంతమధుప సంప్రీతియగునె? చాలు వనకేళి" యని ప్రాణసఖులు దెలుప॥

కం॥ బింబాధరి స్వావమలముఖ, బింబాధరితాబ్జయై కృపీటక్రీడా
డంబరగతి శంబరజక, దంబగతిం బరఁగు సరసి నరసి రసోక్తిన్॥ 16

తే॥ సరసిజలతాంగుమధ్య తెప్పరికఁ దెలుప, సరసిజలదేవతను మొక్కి చారుసరసి

వనతటానతగాత్రియై వారిరుహాభ, వనతటాన మెఱుంగు పావడ ధరించి 18

కం॥ చక్కని చెలులుం దానును, దిక్కులఁగమిఁ గూడి వచ్చె దేరాకళనా
నక్కలికి కొలఁకుఁ జొచ్చెను, జక్కవకవ బెదర నీరజంబులు చెదరన్॥ 19

ఉ॥ చంచలలోచనల్ సరభసంబున నిట్లు కొలంకుఁ జొచ్చి కా
వించు పయోవిహారముల వేఁగున కోపఁగ రాక తత్తనూ
కాంచనవల్లికాప్రభలు గాంచి తలంకెను శీల శేషె ఝ
మ్మంచు ను నంచితాంబుజ దళాంచలచంచలచంచరీకముల్॥ 20

చ॥ ఘనతిమిరాసితాలక యొకర్తు సమీకరణాభ్ర మోద్గతిన్
వనజరసస్థితుల్ చెదర వారివిహార మొనర్చె యూనమో
హనకుచకుంభసామ్యధురహంక్రతి మగ్నగహంసచక్రముల్
కనుగొనుమాత్రనే కడుఁ బకాబకలై చనఁ గొప్పదిప్పుచున్॥ 21

చ॥ ఒకతిమిరోపమానకచ యొక్క రథాంగమునన్ సరస్సులిన్
గదవికచేయ నిర్భరను గాసిలఁ జేసెఁ గశాధరాస్య వే
ఱొకతె కకప్రచారమున నోలయుటున్న మహోత్పలాక్షు లం
దును నది శోభమానములఁ బూలిరి కొందఱు సంపడింపఁగన్॥ 22

చ॥ "కువలయితాస్య ! యంబుధరకుంతల ! చంపకనాస ! చంద్రికా
ధవళిమహాస ! నీవనసగన్నమాత్రిసెత్సడించె నీ
యవిరళచక్రిహంసమధుపాబ్జము,, లంచు నెపంబు చేసి ప్రా
భవమున ముంచె నొర్తు నొకభామ సరోవరసీమ నీఁదుచున్

శా॥ ప్రాజ్యాలంకృతిఁ గేల నబ్జములు మీరన్ నీటఁ బద్మాసన
ప్రజ్యప్రౌఢిమ నిందిరం గదిసి క్రీడల్గనై యీఁదుచున్
సజ్జ్యోతిష్మతులై కనందగిరి తత్సాలోక్యసామీప్యసా
యుజ్యంబుల్ గనుఁగొందఱు న్వగుకోర్కెన్ సర్వక్రీడలన్ 24

వ॥ ఇత్తెఱంగున నుత్తుంగ రథాంగ చక్రాంగ సారంగ తరంగితంబగు సరోవ
ధ్యరంగంబునం గురంగేక్షణలం గూడి జలకేలి నోలలాడి కలిమిపూఁబోఁడి యలరఁ గూడి
యున్నయెడ. 25

"భగవంతుండైన హరి విరాడ్విగ్రహమునందు భూత భవిష్యద్వర్తమానంబైన విశ్వంబు విలోక్యమానంబగు-ధరణీ సలిల తేజస్సమీరణ గగనాహంకార మహత్తత్వంబులనియెడి సప్తావరణంబుల చేత నావృతంబగు మహాండ కోశంబైన శరీరంబునందు ధారణాశ్రయంబైన వైరాజ పురుషుండు దేజరిల్లు నమ్మహాత్మునికిఁ బాదమూలంబు పాతాళంబు పార్ష్ణి భాగ పాదాగ్రంబులు రసాతలంబు గుల్ఫంబు మహాతలంబు జంఘలు తలాతలంబు జానుద్వయంబు సుతలంబు-ఊరువులు వితలాతలంబు జఘనంబు మహీతలంబు నాభివివరంబు నభస్స్థలంబు వక్షంబు గ్రహతారక ముఖరజ్యోతి స్సమూహసమేతంబగు నక్షత్రలోకంబు గ్రీవయు మహర్లోకంబు ముఖంబు జనలోకంబు లలాటంబు తపోలోకంబు శీర్షంబు సత్యలోకంబు బాహుదండంబు లింద్రాదులు కర్ణంబులు దిశలు శ్రవణేంద్రియంబు శబ్దంబు నాసాపుటంబు లశ్వినీ దేవతలు ఘ్రాణేంద్రియంబు గంధంబు వదనంబు వహ్ని నేత్రంబు లంతరిక్షంబు చక్షురింద్రియంబులు సూర్యుండు రేయింబగళ్లు ఱెప్పలు భ్రూయుగ్మ విజృంభణంబు బ్రహ్మపదంబు తాలువులు జలంబు జిహ్వేంద్రియంబు రసంబు సంభాషణంబులు సకల వేదంబులు దంష్ట్రలు దండధరుండు దంతంబులు పుత్త్రాది స్నేహకళలు నగవులు జనోన్మాదకారిణియగు మాయ కటాక్షంబులు దురంత సర్గంబులు పెదవులు వ్రీడాలోభంబులు స్తనంబులు ధర్మంబు వెన్ను ధర్మమార్గంబు మేఢ్రంబు ప్రజాపతియు వృషణంబులు మిత్రావరుణులు జఠరంబు సముద్రంబులు శల్యసంఘంబులు గిరులు నాడీ నివహంబులు నదులు తనూరుహంబులు తరువులు నిశ్వాసంబులు వాయువులు కాలంబు గమనంబు కర్మంబులు నానావిధజంతు సన్నివహ సంభవ సంచరణంబులు మనము చంద్రుండు చిత్తంబు మహత్తత్వం బహంకారంబు రుద్రుం డశ్వాశ్వతర్యుష్ట్రగజంబులు నఖంబులు కటిప్రదేశంబు పశు మృగాదులు విచిత్రంబులైన శిల్పనైపుణ్యంబులు పక్షంబులు బుద్ధి మనువు నివాసంబు పురుషుండు షడ్జాదులైన స్వరవిశేషంబులు గంధర్వ విద్యాధర సిద్ధ చారణాప్సర స్సమూహంబులు స్మృతి ప్రహ్లాద ప్రముఖులు వీర్యంబు దైత్య దానవానీకంబై యుండు-మఱియు నమ్మహావిభునకు ముఖంబు బ్రాహ్మణులు భుజంబులు క్షత్రియులు-ఊరులు వైశ్యులు చరణంబులు శూద్రులు నామంబులు నానావిధంబులైన వసురుద్రాది దేవతాభిధానంబులు ద్రవ్యంబులు హవిర్భాగంబులు కర్మంబులు యజ్ఞప్రయోగంబులు నిట్టి సర్వమయుండైన పరమేశ్వరుని విగ్రహంబున ముముక్షుండైనవాఁడు మన స్సంధానంబు సేయవలయు" నని భాగవతాదులయందు విస్పష్టముగ విరాట్స్వరూపము దెలుపఁబడియుండ విరాట్ఛబ్దమునకు విశ్వబ్రహ్మ శబ్దమొకటి తరువాయిచేసి యాతనికి బ్రహ్మ

ఘును పృథివి పాదమునియు విష్ణువనుసప్పుడు నాభియనియు రుద్రుండను తేజస్సు వక్ష మనియు నెవ్వినో తోఁచినట్లు వ్రాతలు వ్రాసెను. ఇందలి నిశ్చయానిశ్చయములు చదువరులే గ్రహింతురుగాక. జగత్ప్రఖ్యాతములైన గ్రంథము లెన్నియోయుండ వీరు మాటకు ముందు మూలస్తంభ మొకటి ప్రమాణముగఁ జూపింతురు. ఊర్ధ్వజ స్తంభము శ్రుతియో స్మృతియో పురాణమో యేదికి నెఱుకపడదు. పృథివ్యప్తేజో వాయ్వాకాశములును బ్రహ్మ విష్ణు రుద్రాదులును లేక సర్వశూన్యమయియుండినప్పుడు మూలపురుషుండున్నమాట నిజమేకాని యాతనికి విశ్వబ్రహ్మ యనుపేరును బంచముఖములును నుండి యాముఖములకె సద్యోజాత వామదేవాఘోర తత్పురుషేశాన్య నామములుగలిగి యుండుటమాత్రము కల్ల. వేదవ్యాసుండు నింద్యుండనియుఁ దత్కృతములగు నష్టాదశ పురాణములును నప్రమాణములనియుఁ జెప్పిన మార్గసహాయాచారి మరలఁ దద్వ్యాస కర్తృకములగు నాగరఖండమే యట్లు ప్రమాణముగా గ్రహించెనో తెలియ రాకున్నయది. ఐతే నాగర ఖండము వ్యాసకర్తృకమనికాని స్కాందపురాణాంతర్గతమనికాని యీతండు గమనింపలేదేమో. విశ్వబ్రాహ్మణులమని బైలువెడలిన యోనవనాగరికులారా ! మార్గసహాయాచారి పతితకాయుండు. మీరందఱాతఁడు ప్రచురించిన చిత్తూరుజిల్లాతీర్పును పుస్తకమును ముఖ్యప్రమాణముగా భావించుచున్నారు. అందు వకవక లనంతములు. వానికి జవాబీయవలసినవారు మీరే. అందొకచో శ్లో॥ వేశ్యాయా దర్శనం పుణ్యం స్పర్శనం పాపనాశనం । చుంబనం సర్వతీర్థాని మైథునం మోక్షసాధనం॥ అని యుదాహరింపఁబడియున్నది. అది కిం గ్రంథస్థము ? ఈ ఫలశ్రుతి యన్నిజాతులవారికిని సంబంధించినదా ? లేక మీజాతివారికేనా ? ఆసంగతి యొకమారు తెలుపుఁడు. అట్లు తెలిపి తచ్ఛ్లోకోదాహరణము యుక్తమని నిరూపించినచోఁ దద్గ్రంథము ప్రమాణమే. లేనిచో బూఁతుల పంచాంగమనుటకు సందేహముండదు. శ్లో॥ దర్శనా చ్చిత్తవైకల్యం స్పర్శనాత్తు ధనక్షయః । సంభోగాత్కిల్బిషం సద్య స్త్రీణాం ప్రత్యక్ష రాక్షసాం॥ ఇత్యాది నీతులు చెప్పఁబడియున్నవికాని మైబూఁతు లేగ్రంథమందును వినంబడవు. ఐతే లోకములో దుష్కరవస్తుప్రాప్తి మోక్షతుల్యముగానే భావింపఁబడుచుండును. వేశ్యలు సాధారణముగా నిరాపేక్షులయిన్ట్ల నృత్యాదులొనర్చుటే దుష్కరమయినందునఁ గాఁబోలు మీమార్గసహాయుండు తన్మైమనున నందంత మైత్రిన్ సంపాదించినాఁడు. నానాయోని సముద్భవులగు ఋషుల గోత్రములందుఁబుట్టిన మీరార్షేయులనియు కేవలము విశ్వబ్రహ్మ నోటిలోనుండి యూడిపడిన మీము పౌరుషేయులమనియుఁ గదా మీరు చెప్పుచుంటిరి ?

అట్టి పౌరుషేయులకు మూల సానగాది ఋషిపరంపర యెక్కడిది? అట్టి ఋషి పరంపరయుండెడి తత్పరంపరవలననే యుష్మజ్జాతీయు లుత్పన్నులైనచో మీరు నార్షేయులే యగుదురు. మీపౌరుషేయత్వము పూర్వపక్షము నగు.

ఓగ్రంథకార పండితులారా! గ్రంథకారశబ్దమేమి తత్పర్యాయపదములేమి మాయందు యౌగికముచే నన్వయించునుగాని రూఢిచే నన్వయింపవనియు మేము విశ్వబ్రాహ్మణపౌరుషేయ శబ్దవాచ్యులమేయనియుఁ గదా మీవాదము? కానిండు-ఇంతయప్రతిహతమయిన వాదమునకు దిగినవారు పలుమారులు నాచేఁబ్రశ్నింపఁబడుచున్నను నెక్కమాఱైనను విశ్వబ్రాహ్మణపౌరుషేయశబ్దములకు వ్యుత్పత్తి చెప్ప యేలసాహసులు చేయరు? స్మృతీతిహాసపురాణములు మీకుఁ బనికిరానేరావుకదా? వానియందుఁగాక యీశైశబ్దద్వయము ఋగ్యజుస్సామాథర్వణములయందే యున్నదో? లేక మీప్రణవవేదమందే యున్నదో? యొకసారికనఁబడుచుండు మీమూలస్తంభాదుల్యాధునికములందుఁగాక నాగరఖండము సంస్కృతపుఁబ్రతియందుజూపినను మాకిష్టమే - అట్లుచూపిన మిమ్ము విశ్వబ్రాహ్మణులారా! యనియే సంబోధనచేతును - విశ్వబ్రాహ్మణులమనికికాని బ్రాహ్మణులమనలేదుకదాయనియు విశ్వబ్రాహ్మణులన్నఁ గంసాలులన్నమాటయేయనియు నిత్యాదికారణములతోఁ గొందఱు పెద్దమనుష్యులు విశ్వబ్రాహ్మణులనినంతనె మనసొట్టిముత్యాలేమిరాలేనని యసఁజూచుచునేయున్నవారు - ఇదియు బాగుగనేయున్నది కాని విశ్వబ్రహ్మోపనిషత్తుల కుపనిషత్తులేరచించు సామర్థ్యముగలపండితులు బయలుదేరిరికావున వారిజవాబువినిన మీఁదఁగాని వారికిఁ దచ్ఛబ్దసంబోధన సేయ మనసొప్పకున్నయది - నీమొప్పుదలతో మాకేమియనియందురా? మీమీకులముల కిండియాప్రక్రవర్తియనిపేరిడుకొనిన మిమ్ముఁ గొట్టువారెవరు? పెట్టుకొనుఁడు - లేక యీశబ్దముల వ్యుత్పత్తిలో మీకేమయిన సందియంబులుండిన మ॥ నాళ్ల చెఱ్ఱ రామారావుగారివద్దకిఁ బొండు - వారు వీనియుత్పత్తులు చక్కఁగా నిరూపింపఁగలరు - మనమార్గసహాయాచారి సదరుతీర్పులో "ప్రణవస్సర్వవేదేషు శబ్దః ఖేపౌరుషంనృషు" అనుగీతావాక్యము నుదాహరించెను - దానియర్థము మీకేయనుకూలమో మాకేయనుకూలమో విచారింపుఁడు - "మమ్ము విశ్వబ్రహ్మవంశస్థులఁగా వేదము మొఱపెట్టుచున్న" దని మార్గసహాయుఁడువ్రాసెను - పాపము వేదమునకు స్వర్ణకారసంస్తుతి దప్ప వేఱొండుపనియే లేదు కాఁబోలు? ఏదీ యేవేదము "కాష్ఠతక్షలాదాసులు విశ్వబ్రహ్మవంశజు" లని చెప్పుచున్నదో కొంచెముసూపుఁడు- "ఆకాష్ఠతక్షకలాదత్వాదులు వృత్తులు - వానిచేఁగులములకు ప్రాశస్త్యమేమి" యనియందురా? "క్షత్రియవైశ్యజాతులకంటె నుత్కృష్ట

మగు ప్రథమజాతియే మాది" యనికదా మీరనుట? ఆప్రథమజాతి బ్రాహ్మణజాతికాని విశ్వబ్రాహ్మణజాతికాదు - పోనిం డావిశ్వశబ్దము బ్రాహ్మణులముగాక బ్రాహ్మణులమనిస్వపహరించెడిమాయందలి యతివ్యాప్తి నివారణార్థమయి వేయఁబడినదేయగుఁగాక - ఆబ్రాహ్మణజాతికిఁ జెప్పినవి యీస్వర్ణస్తేయతాచామఘాతాదులుకావు - ఇంతకుఁ బూర్వమేమీసహాయాచారిప్రమాణముగా గ్రహించిన గీతలయందలి శ్లో॥ బ్రాహ్మణక్షత్రియవిశాం । శూద్రాణాంచపరంతప । కర్మాణిప్రవిభక్తాని । స్వభావప్రభవైర్గుణైః ॥ శమో దమ స్తప శ్శౌచం క్షాంతి రార్జవమేవచ। జ్ఞానం విజ్ఞాన మాస్తిక్యం బ్రాహ్మం కర్మస్వభావజం॥ అను భగవదుక్తిప్రకారము శమదమతపశ్శౌచాదులు - ఆతరువాయిగనే శ్రీకృష్ణులు శ్లో॥యతఃప్రవృత్తిర్భూతానాం యేనసర్వమిదంతతం । స్వకర్మణాతమభ్యర్చ్య సిద్ధింవిందతిమానవః । శ్రేయాన్ స్వధర్మోవిగుణః । పరధర్మాత్స్వనుష్ఠితాత్ । స్వభావనియతంకర్మ । కుర్వన్నాప్నోతికిల్బిషం ॥ సహజంకర్మకౌంతేయ సదోషమపినత్యజేత్ ॥ అనికూడఁజెప్పియుండిరి - వీనిభావము - ఎవనివలన సమస్తభూతములుజనించెనో యెవఁడుసర్వజగద్వ్యాపియో యట్టియీశ్వరుని స్వవర్ణోచితకర్మాచరణపురస్సరముగ నర్చించినమనుజుఁడు సిద్ధినిబొందును - పరధర్మముకంటె స్వధర్మము ప్రశస్యముకాకున్నను శ్రేష్ఠమె - స్వభావప్రభవమగు నిజవర్ణోచితకర్మనే యాచరించుపురుషునకు విషములోఁబుట్టిన పురుగునకుంబోలెఁ గిల్బిష మాపాదింపనేరదు- సహజకర్మ సదోషమయినను ద్యజింపఁగూడదు అని - మీరును భాష్యాదులుసూడ మెదలిడితిరికావున నిది శంకరభాష్యానుసారముగానేవ్రాసితి - పైప్రశ్నకు సదుత్తరమీయుఁడు - మీచిత్తూరుజిల్లాతీర్పులో నంతగావ్యాసునినిందించియుఁ దత్కృతకములేయగు కొన్ని పురాణేతిహాసములు ప్రమాణముగాఁ జూపఁబడియున్నవి - యీగీతావాక్యము లందువలననే నేనుదహరించుట తటస్థమయ్యె - ఇట్లయినఁగాని మీయసంగతములకు జవాబుగానుండదని చూపితిఁగాని లేనిచో మీరెక్కడఁగోరిన నక్కడనేయేతదర్థబోధకములగు ప్రమాణములు చూపఁబడును.

మావలన లోకులకుఁ బ్రయోజనము లేశమేనిలేదనియు మీవలన సర్వజనులును సౌఖ్యమనుభవించుచున్నారనియు మఱియొక మీయాచారిగారివ్రాఁత కనుపట్టుచున్నది మావలన లోకులకుపయోగము లేకపోతేఁ బోవుఁగాక - కుమ్మరవాఁడు కుండలిచ్చియు మంగలవాఁడు క్షౌరముచేసియుఁ జాకలివాఁడు బట్టలుతికియు మాదిగవాఁడు చెప్పులుకుట్టియుఁ బ్రజాసౌఖ్యకారకులగుచున్నవారు - ఇదియునుంగాక మీరుమీ కనియతములగు బ్రాహ్మణకర్మల కెట్లుదిగుచుంటిరో మీస్వర్ణస్తేయాదుల కితరులట్లేదిగు

# మహారాజశ్రీ కొప్పరపువారికిని

# బ్రహ్మశ్రీ

# తిరుపతి వెంకటేశ్వరులకును

# జరిగిన

# యుత్తర ప్రత్యుత్తరములు.

షరా — ఇవియన్నియు పూర్వముఁ బద్యము
లతో గ్రంథరూపముగాఁ బ్రకటింపఁబడును

చంద్రికాప్రెస్, గుంటూరు.

1911.

## బ్రహ్మశ్రీ తిరుపతి వేంకటేశ్వర కవీశ్వరులకు

మ॥ తిరుపతి వేంకటేశకవిధీయులటంచు వ్యాది విన్నపంబు, కొ।
స్వరపు శతావధానులనువారలలో నొకరుండ, నాత్మలో।
నిరతము మీరు మున్నొసగు స్నేహమె నిల్వగ గోరువాడ, మీ
పరువును మాపుమాటకు జవాబునొసంగినవాడ, నమ్ముడీ॥

ఉ॥ చెన్నపురంబునందు మరి చెప్పగ నొప్పెడిపట్టణంబులం।
దెన్నడు మిమ్ము జూడకయె, యేమ్ప్రసంగవశంబునన్, మిము।
వ్యన్నన జేసి హాస్యమెడి పూట నెరింగియు, మమ్ము బూర్వమే
సన్నుతి జేసి, నేటిసభ శాంతము వీడి వచించు టేమొకో॥

మీరును మేమున్ మైత్రిన్।
బేరుంగొని నాగమనుచు విమతులు నడుమన్।
జేరి కుయుక్తులు పన్నిన।
యారీతి విరోధంగ కట్టుంలాడందగునే॥

గీ॥ అన్యుని సహాయమించుకయైన లేక।
పద్యమవధానమందు జెప్పంగలేని।
మీ మహాధారణాశక్తి మీకె గాక।
యెల్లవారికి నీసభ నెరుకపడియె॥

సీ॥ ఆశుకవిత్వంబు నల్లబ్బనెవరేని యత్నానిమించి సేయంగలేము।
అష్టావధానంబు నావరించెదరేని యత్నానిమించి సేయంగలేము।
శతఘంటకరసంబు సల్పబూనెదరేని యత్నానిమించి సేయంగలేము।
నేత్రావధానంబు నేర్పజూచెదరేని యత్నానిమించి సేయంగలేము।
ఆంధ్రమున, నిన్నియున్ని పద్యములటన్న।
నింత కాలంబులోనన్న, నిందగన్న।
నిట్టి ఘనోత్కర్షంబన్న, నేమి చెప్ప।
తెలుగు మీసంబు నిలుపంగ దివ్వరుడింక॥

ఉ॥ చెప్పినవన్ని చేసెదము, చింతయొకింతయు లేదు వింటన।
చెప్పుడి యుత్తరంబు, సభ చేయుటొ, చేయక మారు వ్రాయుటో

తప్పక వ్రాయఁగాఁ గలనె, ధర్మమె గెల్చునటంచు నమ్మినా ।
తప్పక యింత లేమ, యిది ధార్మికు లందఱు గాంచియుండుటన్ ॥

గుంటూరు. } ఇట్లు,
20-8-11. } కొప్పరపు వెంకటసుబ్బరాయశర్మ, శతావధాని.

శ్రీ పరదేవతాయై నమః

మహారాజశ్రీ కొప్పరపు వెంకటసుబ్బరాయకవిగారికి.

ఆర్యా! పద్యమయాంబుగా తమయుత్తరమందినది, "మీ, మమ్ము మామాటకు జవాబు నొసంగినవాడనమ్ముఁడీ" అని వ్రాయించినారు ఏ సందర్భమునం దే విషయము సందేహముగా నా యేమాట మీ రేపత్రమున మంపినదో యా విషయము విపులముగా వ్రాయించినం గాని మీకుఁ దగిన యుత్తరమిచ్చుటకు వీలులేదు. కావున వెంటనే దయచేసి యావిషయమును వ్రాయింతురుగాక. — 21-8-11.

ఇట్లు,
దివాకర్ల తిరుపతిశాస్త్రి.

మహారాజశ్రీ తిరుపతి వేంకటేశ్వరకవులకు.

మా ప్రతిజ్ఞాపత్రికకు జవాబుగా మీలో తిరుపతిశాస్త్రిగారి చేవ్రాలుతో బంపిన జాబు చూచితిమి. తిరుపతిశాస్త్రిగారికి గలిగిన సందేహము వెంకటశాస్త్రిగారయిన నివారింపఁగలరుకాఁబోలు. మమ్మును మాపుమాటయెట్టిదియో మీ రెఱుఁగుదురు గాని మీలో నొకరు గాని గ్రహింపకుండిన స్థితియించుట మిగుల హాస్యాస్పదముగా నుండెను. సభ్యులందఱుం గలరు యుచితానుచిత స్థితి తెలిసియే యుండిరి, ఆవిషయము వ్రాయవలసియుండదనెదము.

మీ విజ్ఞాపనములలో, నొకటి యాంధ్రభాషాభిమానివిగా వర్ణించియుంటిరి. ఆంధ్రభాషయందు మాకు కవిత్వావధానములచే మిమ్మ

తిలకించి యోడించుటకు ప్రతిజ్ఞ బూనినాము

చ॥ గురుతరశీలురైన సహగుర్వగనుంటిమిగాని, ఘోనుతా।
పరమునవక్కరాదనరు, సభ్యులు, నాటినబాధలంబుగం।
దఱగొలుపేయకాంధ్రమున నాశుకవిత్వ శతావధానముల్।
విరచన సేయరాధిపులయ్యు, వెంటనె మేఘవియాపరించి ఘ।
నరసభవి ప్రతిజ్ఞ దెలుపంగలవారము దీయుచేతు మ।
క్కరణిగనన్ ఘటించుటకు నాడు! నిపుడొప్పక దాటిరేని మీ।
గురుసభవారసభూడిన ఉనాగ ధలంతువు గ్రాత పరిడితుల్।
పరకులు సర్వజనుల్ పలుమాటలేటికిన్

గుంటూరు, } ఇట్లు,
22-8-11. } కొప్పరపు వెంకటసుబ్బరాయశర్మ, శతావధాని.

శ్రీ సర్వదేవతాధ్యానము.

గుంటూరు, 23-8-11.

మహారాజశ్రీ కొప్పరపు వెంకటసుబ్బరాయశర్మగారికి.

ఆర్యా,

(1) 22-8-11 తేదీని మీరు ప్రచురించి పంపించిన అచ్చుపత్రిక అందినది. మీరు 21 తేదీని మాకుఁబంపిన పత్రికయందు మీతో వివదించుటకుఁ గాలములేదో యేదో యొక విషయము, సందిగ్ధముగా వ్రాసి, యది విఫలముగా వ్రాయుఁడని నాచే నడుగఁబడితిరి, అపదిష్టుండనిం," దని చెప్పకయే బాధకపరిచినారు, అసద్ధేతుకముగు వివాదము ప్రాంజలార్పితకథా.

(2). రెండవ పత్రికయందు :" వీరామిత్రాష్టకులల్లో సుకటియాంధ్రభాషదియనిక దానకార్యాచరించియున్నారు." అను నొక వాక్యము గలదు దీనివలన మీ మెప్పుడో యొకనినుజ్చియో యే ప్రసక్తియందో పదు వోచిమునకు జేసి నిర్వహించుకొన్న ప్రతిజ్ఞాపద్యముంబురస్కరించుకొని మీరువాదమునకుదిగినట్లు కనుపట్టుచున్నది. కాని యీ వివాదపుఁబద్యమునకే మే కారణమునో మాకుఁదెలియలేదనుకొనియె

దను. మానానారాజసందర్శనము పుట 43 చూచి తెలుసుకొనుం డు. తెలియకేని పెద్దలనడుగుండు.

(3) ఆపద్యమునకు సవార్థముచేసి పృథాగా మావిషయమై యితరుల్వ్రాసి ప్రకటించిన యంశముటుండనిండు.

(4) ఈప్రతిజ్ఞ ప్రస్తుతవిషయము కాకపోయినను మీరయంతట మాకుపురస్కరించుకొని వివాదమునకు దిగుటచే నయ్యది యింతటనుండి మీరుమొదలుగూడ నిర్వహించుట కంగీకరింపక తప్పినదికాదు.

(5) మాపద్యమునకు లక్ష్యముగా కవివరులాంధ్ర గీర్వాణభాషలు రెంటియందును ప్రఖ్యాతులవారేకాని సామాన్యులెన్నటికిని గారు. మీరు రెండుభాషలును దెలియనను నంశము మీ 1,2 పత్రికలే వేనోళ్ల ఘోషించుచున్నవి.

(6) ఉభయభాషలయందును గవిత్వవిషయంబున మాకుంగల శక్తులన్నియుం గలిగి యుండుట జూపియు మమ్ము దిరస్కరింపం దలంచిన వారిం గాని మేమెన్నడు నంగీకరింపము. ఉంకెంతమంది వారిని జయించుట మాకంత గౌరవహేతువుం గానేరదు. కావున "నుభయభాషల యందును" అనినూడ వ్రాసినంతనే గాని మీపక్షమాకు రావలసినదిగాదు. (ప్రయోజనమనుద్దిశ్య నమందోపి ప్రవర్తతే).

(7). మావి ; ; శ్లోకాద్రిదివారము నను నే యవకాశమిచ్చితిరిగాని మీకు మేము మీరడిగినంత యవకాశముని చ్చెదము.

(8) 'వివాహశ్చ వివాదశ్చ సమయో రేవశోభతే' ప్రకారా విషయాంతరవ్యక్తి...

(9) మీరుమాకుం దెలిపిన యంశములలో నేకదేశప్రవిష్టులు మాత్రమేయయినను మీలోనొకంబట్టి మీరు పరస్పరం బనుగ్రహింతుమే యను నాశానుండు తెప్పుక నొక రాంధ్రభాషైకదేశమాత్రవ్య భాషయందు గాని నిర్వర్తి గప్రాశ నౌశబ్దార్థసాధ్య సకలమార్గమునం గాని యిన్నాళ్లుం గాని సమ్మతింపుడని కాలుద్రవ్వినచో మూర్ఖమూహాచార్యనందుకు మూడం బడవలసినదేనా! అందులకుం బ్రాజ్ఞులు సమ్మతింపవలసిన దేనా! మాకుంగల శక్తులలో నేకైకదేశమున నంతో యింతో యెంతో

యొతేఁగినవారెల్ల మమ్మెక్కిరింపఁదగువారేనా! శాంతంపాపం

(10) కావున నెన్నఁటికిని మీరనుమానపడెడు "ఉభయభాషలయందును" అనుమాటచెప్పుకొననిచో మాప్రతిజ్ఞాభంగమున్నదందురు తగదు తగదు తగనేతగదు.

(11) మీరనుపుఁబట్టిన ముఖ్యభాషాన్యతరకవిషయము కాక యుభయభాషాకవితావిషయమే యగుటంజేసెను దానిం బరిగ్రహించుకొని మీరుమీవారునుఁ దిగుటచేతను నిట్లువ్రాయవలసివచ్చినది.

(12) ఈవ్రాతవలనఁ దేల్యఁగానే మీరు వప్పుకొంటిరని యనుకొనకుఁడు.

(13) మాప్రతిజ్ఞాభంగోద్యమము వదలుకొని మీరేర్చినయంత యాంధ్రంబులోనే మీకుఁగల శక్తులువిస్తరించి దానికొక ప్రతిజ్ఞఁ జేయఁ జాలితిరేని తర్కంగము మాకు యాశనర్గంబని తోఁచెనేని యందులకుం బ్రయత్నింతుము.

గుంటూరు, 25-8-11.

మహారాజశ్రీ దివాకర్ల తిరుపతిశాస్త్రిగారికి.

అయ్యా 23-8-11 తేదిగల బాబుచేసినది, ఆంధ్రభాషయం దాశుకవిత్వావధానములచే మిమ్ము తిరస్కరించి యోడించెదమని యిదివరకే వ్రాసియుంటిమి, మీరంగీకరించుటకొడంబడక నేనేమో వ్రాసిన ప్రయోజనములేదు, అందులకియ్యకొనవలెనని 28-8-11 తారీఖున పగలు 1 గంటకు సభకూర్చబడును, ఆసభయందే మీ మా సామర్థ్యములు తెలియఁబడును, కావున మీరిందులకు సమ్మతించి వ్రాసినచో సభా ప్రదేశము తెలుపబడును, సమ్మతింపక మీరెట్లువ్రాసిన నన్నిటికి నిరుద్యోగవాదముగా గ్రహింపవలెను.

ఇట్లు,
కొప్పరపు వెంకటసుబ్బరాయశర్మ, శతావధాని.

శ్రీమత్పరదేవతాయై నమః

మ॥ రా॥ రా॥ కొప్పరపు వెంకటసుబ్బరాయశర్మగారికి.

(1) మీ 25-8-11 తేదిగల యుత్తరమందినది, మీరేదోగతి మాబారినుండి తప్పించుకొనఁదలఁచినట్లును బిదపఁ బ్రగల్భములు ప్రకటిం

పంపలంచినట్లును మీయిప్పటి యుత్తరపుబైఖరి పూర్తిగాఁజెప్పుచున్నది.

(2) కలసిన యేర్పాటులన్నియుఁ జేసికొనక యేపనికిఁగాని యొప్పరుగాని దిగుట భావ్యముకాదుకదా!

(3) ఒకయాంధ్రకవిత్వములో శతావధానాంకకవిత్వములు తప్ప మీకేదియును దెలియదని మీరొప్పుకొనినట్లు ప్రకటపడుచున్నది.

(4) మొదట సప్తావధానముఁగూడనెత్తికొని యిప్పుడది కదలిపెట్టి రెందులకో! అందులఁ గొన్నివిషయములు పూర్వసంచితములు తమకు నలవికానివియుంగుటచేతనా! సంక్షేపింపుకొంటిరి, శేషించిన శతావధానాంకకవిత్వములయందే క్రమముగా దూషైకిఁగాలుద్రవ్వఁదలఁచుకొందము, ఇయ్యది మాచ్చరముచే మమ్మునిజయించు పూనికకతననేర్పడినదిగాన నందలివిషయములు మీకు మేమేర్పఱచుట యుక్తము, మావిషయమునఁదామేర్పఱచుటయు, సమంజసము.

(5) ముందుగాఁ బరాభవమునకుఁ బందెముకూడ నిర్ణయించుకొని యుందుదిగుటయొప్పు.

(6) ఈరెండువిషయములలో నేయది మీరేముందుగాఁ గాలుద్రవ్వినవారగుటచే నందుండు ముందుగామీరే మీకుఁగలశక్తిని బయమాపద్ధగాఁ జూపింపవలయు, తరువాత మేమది యతిశయింపవలయు.

(7) మామీసప్రుంబద్యములో నుదాహరించిన విషయమునకు మీరు తగరని త్రిరూపృత్తిగా మున్నే వ్రాసియుంటిమి, అందులకు మీరు సమ్మతించితిరని మీయుత్తరముతే చెప్పుచున్నదిగదా!

(8) మీరు నేర్చిన యీయనేక శేశములో నైన మిమ్ము మేమేకీతిఁ బరీక్షింతుమో మమ్ము మీరును నట్లే పరీక్షింపవచ్చును కావున నింతవమున్నుగల మా మీయేర్పాటు లీవిషయమునఁ బనికిరావుసుండీ, ఈవిషయములను మీరంగీకరించినచో నీక్రిందియంశములు ముందుగాఁదెలియఁ జేయవలయును.

(9) సభాధ్యక్షుఁడెవరు? నిర్ణాయకులుగు సభ్యులెవరు? (వీరుమన

యుభయుల యంగీకృతికిని బాధ్యులుగానుండవలయును.)

(10) ఇదియంతయు నెఱుంగగా సత్యమును గాని మునుపటి ప్రశ్నయొక్క మెలకువ లేని స్నేహమునకిందుచేత భంగకారికాకపోయినది కావున మీరు కోరినచొప్పున మీ యాదరించెదనిన్నెగనే ప్రయత్నింతును.

(11) సహోపాధ్యాయులుగా నెపటిదిరాధికారమే నీ సభ క్షాపణ నను తలఁపము మీకుఁగాని మాకుఁగాని యుండఁగూడదు. అంతయు వ్యర్థముగానే ననుకూర్చుకొంచితిరా! సమ్మతమే.

(12) ఇది యేమియును లేక మీరు లోపమా రేదేమో చేసికొనగా నైతిక పక్షములకు సమాధానము వ్రాయకుండఁగనే గాడిలోనికి నెంతో కరఁచితిరా! కానిండు.

(13) నైకట్యసంబంధముతో నిశ్చయించినటు మీకు నుత్తరము మేమేయొప్పుచెదగునోటు నేనొప్పితినొతును, మీరయెవ్వరైను సత్యముండును, విచారించుకొనుఁడు.

(14) తెనిగో ప్రబంధపు నడిపమా సమాదోషములను భంగమునకల్పి నెంచవలెను, దానివలనఁ గలిగెడి నష్టమునకు మీరు పాత్రులు కావలసి వచ్చును.

(15) 23-8-11 వ తేదీని బంపిన మా పత్రికలో “తెలుఁగు నేని మీరు వదలితిరని యనుకొనకుఁడు” అనుమాటలు మాత్రము మా యుదంగీకారమును బూర్తిగా సూచించుచుండఁగా, “ఒకదంబధక” అన్నట్లుగా మీయుద్యమము సాపేక్షమాత్రమునకు వలసివచ్చినది, ఆ మాత్రమున యీ పత్రిక భాష్యమును తెలిసికొనుఁడు.

(16) తెనిగోయుక్తులచే ప్రవర్తించుకొనదలంచక మీరుఁ దేని గానని యనుకొనుచున్న యీ యల్పవిషయములలో నేను న్యాయ్యముగా సమ్మతించి యశమునంద నెంకింపుఁడు... వెంటనే తగినట్లు ముద్రాని ప్రమాణీకరించి పంపఁ జేయుచుందుగాక...

ఇట్లు,

దివాకర్ల తిరుపతిశాస్త్రి.

ఈసంవత్సరము చందాయిచ్చిన—

## స హా యు లు.

1 తంగెడ నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు.

2 పిరాట్ల సీతాకాంతంగారు, చింతపల్లి.

3 పిరాట్ల సత్యనారాయణగారు, చింతపల్లి.

కొప్పరాజుగురుచంద్రశేఖరరావుగారు, ఫారెస్టుగార్డు, నేళ్ళవాగు.

5 కంచర్లలక్ష్మయ్యగారు, ఫారెస్టుగార్డు నాగయ్యపాలెం.

6 వెలుగూరి పిచ్చయ్యగారు, పెదకొదమగుండ్ల.

7 గోరంట్ల పున్నయ్యగారు, పుప్పలపాడు

8 పుప్పలపాటి వెంకటసుబ్బయ్యగారు, కరణం పుప్పలపాడు.

9 కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట.

10 రాజశేఖరుని లక్ష్మీనారాయణగారు, కరణం, చిట్యాల.

11 తుమురుగోటి నరసింహారావుగారు, తిరుమలగిరి.

12 సైదుఖాసింసాహెబుగారు, ఫారెస్టుగారు, చింతపల్లి.

ఇవ్వవలసినవారు—

13 సూరిదేవర సుబ్బానాయుడుగారు, తుమ్మపూడి.

14 పాలుని రామలింగయ్యగారు, ముప్పాళ్ళ.

15 డిమూరం వెంకటశివశాస్త్రిగారు, సంగంజాగర్లమూడి.

16 ఒబావరాజు వెంకటసుబ్బయ్యగారు, కరణం, స్వర్ణ.

17 ఏలేశ్వరం వెంకటసుబ్బారావుగారు, వకీలు, సిద్దిపేట.

18 కవలపల్లిరంగయ్యశాస్త్రిగారు, భాస్కరాచార్యులు, యేలూరు

19 మంచిళ్ళ నారాయణరావుగారు, కంభంపాడు.

20 మోదకు శేషారావుదేశముఖుగారు, నల్లబల్లి.

21 చింతలచెరువు గోవిందరెడ్డిగారు, గ్రామమునసబ్ చంద్రాజుపాలెం

## ప్రధానపోషకులు

### శ్రీశ్రీజగద్గురు విరూపాక్షస్వాములవారు.

ఈసంవత్సరము చందాయిచ్చిన—

### పోషకులు.

1 తాడేపల్లిలక్ష్మీనరసింహారావుగారు, మక్తాదార్, చోల్లేరు.
2 రంగావఝ్ఝల హనుమయ్యగారు, జిల్లాకోర్టువకీలు, గుంటూరు.
3 ప్రత్తిపాటి బ్రాహ్మణులు, వైశ్యులు.

ఇవ్వవలసినవారు—

4 పులిపాకపూర్ణయ్య పంతులుగారు, వకీలు, నర్సరావుపేట.
తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, నగ్గిరాల.
6 రామసింగుగారు, నెల్లూరు.
7 పోలేపల్లి రాజేశ్వరరావు, దేశముఖుగారు పెద్దపల్లి.
8 దేవరాజు మురళీధరరావుగారు, ప్రాదెల.

## SUPPLEMENT.

### నూతనగ్రంథములు.

1. రుక్మాంగద (డ్రామా) రు 1—0—0
నీతులకు పెన్నిధి. నవ్వులతో కడుపుబ్బును
స్త్రీలకును విద్యార్థులకును గూడ దెలియును.

2. మనుసంభవము (డ్రామా) రు 1—0—0
బి. ఏ. తరగతి పరీక్ష గ్రంథము.
దీనిని ప్రదర్శనమందు చూచితీరవలెను.

3. కవిమిత్రము (ముచ్చటైనబయిండు) రు 0—8—0
అర్థానుస్వారశకటరేఫ పదముల నిఘంటువు
విద్యార్థులకును గ్రంథకర్తలకును తోడగును

4. గానసారము (శాస్త్రగ్రంధము) రు 1— —0
సంగీతమును తెలిసికొనెడి శక్తికలుగును
గురుబోధలేకనే యెల్లరకు దెలియును

Apply to the author, చేతపూడి భగవంతరావు, బెజవాడ.